## విలేఖరులు కావలెను

18 సంవత్సరాలుగా వార్తా ప్రపంచంలో నికార్సైన వార్తలకు వేదికగా నిలిచిన నేటి దినపత్రిక సూర్య పత్రికలో అన్నమయ్య జిల్లాలో ఈ క్రింది మండలాలకు విలేకరులు కావలెను.

నిమ్మనపల్లి, పెద్దమండ్యాం, పీటీఎం, ములకలచెరువు, గుర్రంకొండ, కలకడ, వాయల్పాడు, వీరబల్లి, ఓబులవారిపల్లి, రైల్వే కోడూరు క్రైమ్, రాజంపేట క్రైమ్, మరియు రాయచోటి నియోజకవర్గంలో అన్ని మండలాలకు ఆసక్తి ఉన్న విలేఖరులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్

**8897594213, 9515583664**






# సూర్య అన్నమయ్య

నేటి దినపత్రిక

www.suryaa.com

మంగళవారం 22 ఏప్రిల్ 2025 : పేజీలు 8


# అబ్బో ఓట్లు లేకపోయినా...
# నాయకుడే..!




- ◆ నక్కజిత్తులతో పార్టీ పతనమే,,, ◆ అనర్హులకు అందలమిస్తే ఎలా,,,
- ◆ పుల్లంపేట మండలంలో విచిత్ర నాయకుడు,,,,
- ◆ కష్టపడకుండానే తెలుగు తమ్ముళ్లపై పెత్తనం చేసే ఛాన్స్,,,
- ◆ నాలుగు ఓట్లు తేలేని వారు కూడా పార్టీపై ఓవరాక్షన్,,,
- ◆ నమ్మి అవకాశం ఇస్తే అన్నం పెట్టిన వారికే సున్నం పెడుతున్న వైనం,,,
- ◆ అధికారులపై కూడా అదే పెత్తనం,,,
- ◆ వారి అనుమతి లేకుంటే మండలంలోకి ఎమ్మెల్యే కూడా రాకూడదా?
- ◆ ఇంతకీ అంత బడా నాయకుడు ఎవరో?

రైల్వేకోడూరు నియోజకవర్గం పుల్లంపేట మండలంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు ముసుగులో నాయకుడి లా ఒక బిల్డప్ బాబాయ్ చేస్తున్న పెత్తనం చూస్తుంటే దున్నపోతు దున్ని చస్తా ఉంటే పిడుదులు ఒగిరిచ్చి చచ్చాయనే నానుడి గుర్తుకొస్తోందని టీడీపీ శ్రేణులు పేర్కొంటున్నాయి. పుల్లంపేట మండలంలో ఎంతోమంది గొప్ప గొప్ప నాయకులు ఉన్నారు కానీ ఇతనిని చూస్తే మాత్రం ఏదో పెద్ద పార్టీ కోసం కష్టపడ్డట్లు, పార్టీ నే అధికారంలోకి తెచ్చినట్లు ఇతను చేసే హంగామా అంతా ఇంతా కాదు. మరి ఇతను రాజకీయ పార్టీ నాయకుడా అంటే ఏ పార్టీలో చేసిన అనుభవం లేదు. కేవలం రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జి దగ్గర పని చేస్తున్న వ్యక్తి మాత్రమే. దీనికి తోడు ఇతను ఒక ప్రభుత్వ ఉపాధ్యాయుడు. ఇంక మీరే అర్థం చేసుకోవాలి ఆయన నక్కజిత్తులు, బిల్డప్ వ్యవహారాలు ఎలా ఉన్నాయో.

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:**
ప్రభుత్వ అధికారులు రాజకీయ విషయాలలో జోక్యం చేసుకోకూడదని నిబంధనలో ఉన్న పుల్లంపేట మండలంలో మాత్రం ఏకంగా ఒక ఉపాధ్యాయుడు తన స్వార్థ ప్రయోజనాల కోసం సెలవులు పెట్టి మరి బహిరంగంగానే రాజకీయ వ్యవహారాల్లో పాల్గొంటున్నారు. దీనికి తోడు అతను ఒక ఉపాధ్యాయుడు అని మరచి కూడా ఏకంగా మండలస్థాయి అధికారులను, కార్యకర్తలను, ఫీల్డ్ అసిస్టెంట్లను ఇలా ఒకరిని కాదు మండలంలో ఈయన చెప్పిందే విధంగా పని చేయాలి. లేదంటే మాత్రం వెంటనే మిమ్మల్ని ట్రాన్స్ఫర్ చేపిస్తాను, మీపై ఎమ్మెల్యే ద్వారా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తాను, మీకథ తెలుస్తానంటూ ఈయనచేసే బిల్డప్పులు అన్ని ఇన్ని కావు. పోనీ ఈయన ఏమన్నా రాజకీయ కుటుంబానికి చెందిన వాడా, లేక పుల్లంపేట మండలంలో ఎక్కడైనా రాజకీయాలను ప్రభావితం చేయగలడా అంటే మాత్రం పట్టుమని 10 ఓట్లు కూడా వేపించే శక్తి కూడా లేదు. అసలు పుల్లంపేట రాజకీయాలలో ఇతని పేరు కూడా ఎవరికి తెలియదు. ఇతనికి ఉన్న అర్హత ఒక్కటే రైల్వే కోడూరు ఇంచార్జ్ కి సన్నిహితుడు, ఆయన దగ్గర పని చేస్తాడని మాత్రమే. ఇదే నమ్మకంతో ఎన్నికల ముందు జరిగే మిగతా 2లో

## చిరుత మృతి కేసు నుంచి రైతులకు విముక్తి కల్పించండి

**- శాసనమండలి విప్‌కు జనసేన నేత రాందాస్ చౌదరి విజ్ఞప్తి**

**మదనపల్లె రూరల్, మేజర్ న్యూస్ :** చిరుత మృతి కేసులో రైతులకు విముక్తి కల్పించాలని మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయంలో శాసనమండలి ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్ ని పొన్నీటిపాలెం రైతుల కుటుంబాలతో కలిసి మదనపల్లి జనసేన పార్టీ ఇంచార్జి గంగారపు రామదాసు చౌదరి విజ్ఞప్తి చేశారు.చిరుత మృతి ఘటనలో తమ వారిపై అన్యాయంగా కేసులు పెట్టారని,కేసుల నుంచి తమ వారికి విముక్తి కల్పించాలని కోరుతూ మదనపల్లి రూరల్ మండలం,పొన్నూటిపాలెంకు చెందిన రైతుల కుటుంబ సభ్యులు శాసనమండలి ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాదుని కోరారు.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తమ బాధని తెలియచేయాలని కోరారు.కేవలం చిరుత చనిపోయిన ప్రాంతానికి ఆనుకుని ఉన్న భూమిని ప్రామాణికంగా చేసుకుని అటవీశాఖ అధికారులు తమ మిగతా 2లో





## సానిపాయి గంగమ్మ తల్లిని దర్శించుకున్న చమర్తి

**-పలుచోట్ల విందుకు హాజరైన రాజంపేట టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు**

**వీరబల్లి,మేజర్ న్యూస్:** సోమవారం వీరబల్లి మండలంలో పర్యటిస్తూ సానిపాయ గ్రామం గ్రామస్తుల ఆహ్వానం మేరకు గంగమ్మ తల్లి అమ్మవారిని టిడిపి నేతలతో కలిసి దర్శించుకుని రాజంపేట టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు ప్రత్యేకపూజలు నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంతో వైభవంగా ప్రతి సంవత్సరం ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో గంగమ్మ జాతరను వైభవంగా నిర్వహిస్తున్నారు గంగమ్మ మిగతా 2లో

## భూ సమస్యలకు పరిష్కారం చూపండి




**పీలేరు మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా, పీలేరు మండలం, అఖిల భారత మాల సంఘాల జేఏసీ పీలేరు మండల అధ్యక్షులు గుండ్లూరు నాగరాజు, ప్రధాన కార్యదర్శి శివనందన్ ఆధ్వర్యంలో దొడ్డిపల్లి పంచాయతీ సర్వే నంబర్ 470/1 లో ప్రభుత్వ భూమి దురాక్రమణ విషయమై గతం లో పిర్యాదు చేయడం జరిగింది. అయినను సమస్య పరిస్కారం కాలేదని మరియు క్షేత్ర స్థాయిలో ఉన్నటువంటి రెవిన్యూ అధికారులు ఏ మాత్రం పట్టించు కోకుండా పేదల సమస్యల పై నిర్లక్ష్యం వహిస్తుంటే అఖిల భారత మాల సంఘాల జేఏసీ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు గుర్రం నారాయణ సమక్షంలో పీలేరు తహసీల్దార్ వారికి పూర్యాదు చేయడం జరిగింది. రేగళ్ళు గ్రామము ఎల్లంపల్లి హరిజనవాడకు స్మశాన వాటిక మంజూరు చేయాలనీ గతం లో గ్రామ సబలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అయినను ఇంతవరకు స్మశాన వాటిక పైన ఎటువంటి స్పందన రాలేదు అదేవిధంగా ఒక దళితుడైనా వెక్తికి పొలంకు (847/1 సర్వే నెంబర్)దారి మరియు తన పొలం కు హద్దులు (సర్వే నెంబర్1978/3 )మరియు రేగళ్ళు పంచాయతీ లో శెట్టిపల్లి హరిజనవాడకు చెందిన ఆశాది గంగడు, ఆశాది సిద్ధుడు వీరికి బ్రిటీష్ హయామ్‌లో 4 ఎకరాల 98 సెంట్లు భూమి పట్టా ఇవ్వడం జరిగింది కానీ కొంతమంది అగ్రకులస్తులు రెవెన్యూ అధికారుల చేతివాటంతో ఆన్లైన్ పాస్ బుక్ చేసుకున్నారని తహసీల్దార్ వారికి వెబ్ ల్యాండ్ హిస్టరీ కావాలని గ్రామసభలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది తహసీల్దార్ వారు తక్షణమే స్పందించి వీఆర్ఓకి చేయడం జరిగింది. కాని ఒక నాగు రోజులు ఆగండి అని చెప్పి ఇంతవరకు ఎటువంటి సమాచారం గాని మరియు నిర్లక్ష్యంగా నాకు ఆరోగ్యం బాలేదని మాట దాచేయడం జరిగింది. సమస్యలు పరిష్కరించాలని మా తరపున తహసీల్దార్ వారికి వినతిపత్రం ఇవ్వగా తహసీల్దార్ వారు శానుకూలం గా స్పంధించి మీ సమస్యలు అన్ని కూడా నేను పరిష్కరిస్తానని అఖిల భారత మాల సంఘాల జేఏసీ ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు గుర్రం నారాయణ, అన్నమయ్య జిల్లా నాయకులు నక్క వెంకటరమణ, పీలేరు మండల అధ్యక్షుడు గుండ్లూరు నాగరాజు,మండల ప్రధాన కార్య దర్శి శివనందన్, మాలమహానాడు ఐక్యవేదిక పీలేరు మండల అధ్యక్షులు చీకటిపల్లి మల్లికార్జున, డివిజన్ అధ్యక్షులు నారాయణ, మరియు గౌరవ సలహాదారులు మల్లేపల్లి జయరామచంద్రయ్య, రమణ, గుర్రం లోకానాదం, సురేంద్ర, సాయి, రమణ తది తరులు పాల్గొన్నారు

## పాపులమ్మ జ్ఞాపకార్ధం చైతన్య చిన్నారులకు బిస్కెట్స్,మజ్జిగ పంపిణీ



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** తన తల్లి పాపులమ్మ జ్ఞాపకార్థం ఆమె కుమార్తె రాజేశ్వరి పట్టణంలోని దేవతా నగర్ నందు గల చైతన్య సర్వీస్ సొసైటీలో సోమవారం చిన్నారులు,వృద్ధులకు బిస్కెట్స్,మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజేశ్వరి మాట్లాడుతూ నా తల్లి మృతిచెంది ఏడాది పూర్తయినా ఆమె జ్ఞాపకాలు ఇప్పటికీ మాలో పదిలంగా ఉన్నాయన్నారు. మా అమ్మ తొలి వర్ధంతిని చైతన్య చిన్నారులు,వృద్ధుల సమక్షంలో జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరు తమకు ఉన్న దానిలో కొంతమేర సేవా కార్యక్రమాలకు వినియోగించాలని సూచించారు. అనంతరం చైతన్య సంస్థ జనరల్ సెక్రటరీ కవితా రాణి,అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ జీవీఎస్ బాబులు మాట్లాడుతూ రాజేశ్వరి ఆమె తల్లి పాపులమ్మ జ్ఞాపకార్ధం చిన్నారులకు బిస్కెట్స్,మజ్జిగ ప్యాకెట్లు అందజేయడంపై కృతజ్ఞతలు తెలిపారు. దాతల సహాయ,సహకారాలతో చిన్నారులు,వృద్ధుల ఆలనా పాలన చూస్తున్నామన్నారు. అటు చిన్నారులు,వృద్ధులకు నిస్వార్ధమైన సేవలు అందించడమే తమ సంస్థ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో నేటి దినపత్రిక సూర్య మదనపల్లె ఇంచార్జి ఈశ్వర్ రెడ్డి,ఆయన సతీమణి మల్లూరి రేవతి,చైతన్య సంస్థ సిబ్బంది,చిన్నారులు పాల్గొన్నారు.



## చిరుత మృతి కేసు నుంచి రైతులకు విముక్తి కల్పించండి

**(మొదటి పేజీ తరువాయి)**వారిని అరెస్టు చేసినట్లు తెలిపారు. చిరుత మృతిలో తమవారి ప్రమేయం లేకున్నా విచారణ జరపకుండా,కనీసం నోటీసులు కూడా ఇవ్వకుండా అప్పటికప్పుడు అరెస్టులు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి తమ వారికి న్యాయం చేయాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తామని ఈ సందర్భంగా రైతులు కుటుంబాలకు హరిప్రసాద్ హామీ ఇచ్చారు. తమ కుటుంబాల సంక్షేమం కోసం కృషి చేస్తున్న రాందాస్ చౌదరికి రైతు కుటుంబాల వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మైఫోర్స్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అబ్బో ఓట్లు లేకపోయినా నాయకుడే!

**(మొదటి పేజీ తరువాయి)**తతంగం అంతా ఇతని చేతిలో పెడితే ఏమి జరిగిందో తెలుగు తమ్ముళ్లకు బాగా తెలుసు. అయితే ఎన్నికల తర్వాత కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం నియోజకవర్గ నాయకులకు పుల్లంపేటలో నమ్మకస్తుడైన వ్యక్తి లేకపోవడంతో వ్యవహారాలు చూసుకోమంటే నమ్మిన వారిని ముంచేలా, వారికి తీవ్ర చెడ్డ పేరు తెచ్చేలా తన కుటుంబ సభ్యులను అడ్డం పెట్టుకొని బెదిరించడం, లేదంటే నియోజకవర్గ నాయకులకు తప్పుడు సమాచారాన్ని ఇచ్చి వారిపై వేధింపులు చేయడం ఈ నాయకుడి ముసుగులో ఉన్న ఉద్యోగికి బాగా అలవాటయింది. మరి నమ్మినవారికి సున్నం పెట్టేలా వ్యవహరిస్తున్న ఇటువంటి డమ్మీ నాయకులకు మమ్మీ పెత్తనం ఇవ్వడం చూస్తుంటే పేనుకు పెత్తనం ఇస్తే తలంతా ఒరిగింది అనే సామెత గుర్తొస్తుంది.

### అసలు ఈ బిల్డప్ బాబాయ్ రూట్ ఏంటి?

రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జ్ ఆదేశాలతో పుల్లంపేటలో పెత్తనం చేస్తున్న ఈ ప్రభుత్వ నాయకుడి విషయానికొస్తే, పుల్లంపేట మండలంలో ఒక స్కూల్లో పనిచేస్తూ గత కొన్ని సంవత్సరాలుగా ఏదో ఒక కారణాలతో సెలవులు తీసుకుంటూ, వ్యాపారాలు చేసుకుంటూ, బహిరంగంగానే రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో నమ్మకంతో పుల్లంపేట బాధ్యతలు అప్పగిస్తే 8 నెలల్లోనే కార్యకర్తల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చేలా చేసిన ఘనత ఈయనకే దక్కుతుంది. అసలు ప్రభుత్వ ఉద్యోగి సెలవు పెట్టి మరి రాజకీయాలు చేస్తుంటే, బహిరంగంగానే ఈ విషయం తెలుస్తున్న మరి అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదు అర్థం కాని పరిస్థితి. కనీసం నమ్మిన వారి కైనా మంచి పేరు తీసుకువచ్చాడు అంటే మాత్రం కార్యకర్తల నుండి అధికారుల వరకు ఈయన చేసే హంగామా బిల్డప్ చూస్తే రాష్ట్ర నాయకులు కూడా ఈ విధంగా వ్యవహరించాలని మాటలు పుల్లంపేట మండల ప్రజల నుండి వినిపిస్తున్నాయి.

### ఎన్ని ఓట్లు ప్రభావితం చేయగలడు...

పుల్లంపేట పై పెత్తనం చేస్తున్న ఈ డమ్మీ నాయకుడు మండల వ్యాప్తంగా కాకపోయినా కనీసం ఒక వార్డు లో అయినా ఎన్ని ఓట్లు ప్రభావితం చేయగలరని తెలుగు తమ్ముళ్లే బహిరంగ ప్రశ్నిస్తున్నారు. అసలు రాజకీయాల్లో ఓనమాలు కూడా తెలియనీ ఒక వ్యక్తిని ఎలా నమ్మి పుల్లంపేట వ్యవహారాలు అప్పగించారు అర్థం కాని పరిస్థితి ఇలా తయారయింది. అసలు రైల్వే కోడూరులో జనసేన విజయం సాధించిన తర్వాత పుల్లంపేటలో పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నారో లేక ఇలా రాజకీయాల్లో పావలా కూడా లాభం చేకూర్చని వ్యక్తులకు ప్రాధాన్యత ఇచ్చి పార్టీని భ్రష్టు పట్టించడానికి ఇలాంటి వ్యక్తులకు పుల్లంపేటలో పెత్తనం ఇచ్చారు అర్థం కాని పరిస్థితి ఇలా తయారైందని పలువురు తెలుగు తమ్ముళ్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరి ఇన్నేళ్లుగా తెలుగుదేశాన్ని నడిపించిన నాయకులు కార్యకర్తలు ఏమయ్యారో అర్థం కాదు కానీ కేవలం ఇన్చార్జి దగ్గర పని చేస్తున్నారని ఒక్క అర్హతతో ఆయనకు పుల్లంపేట పెత్తనం ఇవ్వడం, అది కూడా ఉద్యోగానికి రాజీనామా చేయకుండా నేను ఫలానా ఇంచార్జ్ పిఎ అని చెప్పుకుంటూ చేస్తున్న హంగామా అసలు వారికి ముప్పు తెచ్చేలా కనిపిస్తోంది. మరి పాపం ఇలాంటి వ్యక్తులకు అవకాశం ఇచ్చిన వారికి ఇతను చేస్తున్న వ్యవహారాలు తెలిసో లేదో తెలియదు కానీ ఇతను చేసే ఓవరాక్షన్ కి మాత్రం అసలు నాయకులకు ఎసరు వచ్చేలా, వారిని అప్రతిష్ట పాలు చేసేలా, వారికి అవినీతి మరక అంటే ఎలా వ్యవహారాలు సాగుతున్నాయి అన్నది మాత్రం ముమ్మాటికీ సత్యం. ఇప్పటికైనా ఎంతో రాజకీయ చరిత్ర గల పుల్లంపేట మండలంలో కూటమి ప్రభుత్వంలో అర్హులైన వ్యక్తులకు పెత్తనం ఇస్తే మాత్రం రాబోయే ఎన్నికల్లో కనీసం ఉనికిని చాటుకోవచ్చని అలా కాకుండా ఇలాంటి బిల్డప్ బాబాయ్ లకు పెత్తనం ఇస్తే మాత్రం ఈసారి ఎన్నికల్లో డిపాజిట్లు కూడా రావని పలువురు తెలియజేస్తున్నారు.

### అధికారులు ఏం చేస్తున్నారో?

ఒక ప్రభుత్వ ఉపాధ్యాయుడు సెలవు పెట్టి మరి బహిరంగంగా రాజకీయ వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటూ, ప్రభుత్వాధికారులను బెదిరిస్తుంటే మరి చర్యలు తీసుకోవాల్సిన అధికారులు ఎందుకు నిద్ర మత్తులో ఉన్నారో అర్థం కాని పరిస్థితి. ఇదే విషయాన్ని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తే ఫిర్యాదుదారులపైనే మిమ్మల్ని చంపేస్తాం, మా ఇన్చార్జి ఉన్నారు, మా జోలికి వస్తే ఫిర్యాదు చేసిన వారికి, చర్యలు తీసుకునే అధికారులకు కూడా చావు తప్పదు అంటూ ఆ ప్రభుత్వ ఉద్యోగి బంధువులు బెదిరిస్తున్నారు అంటే పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవచ్చు. మరి ఇంతకీ ఆయనకు అంత సీను ఉందా అంటే పుల్లంపేట ప్రజలు పక్కున నవ్వేస్తున్నారు. మరి ప్రజలకు ఆ నక్కజిత్తుల నాటకాల వ్యక్తి గురించి తెలిసిన మరి రాజకీయాలు నడుపుతున్న నియోజకవర్గ నాయకులకు ఎందుకు తెలియడం లేదు అర్థం కాని పరిస్థితి. ఇప్పటికే ఇలాంటి వ్యక్తులకు పెత్తనం ఇచ్చారు అనే ఉద్దేశంతో చాలామంది కరుడుగట్టిన టిడిపి నాయకులు పార్టీ కార్యక్రమాలకు కూడా దూరంగా ఉన్నారంటే పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవచ్చు. ఎనిమిది నెలల్లోనే కాకుండా పుల్లంపేట మండలంలో, పట్టణంలో సార్ వారు చేసిన అనేక బెదిరింపులు, వ్యవహారాలను రోజుకు ఒకటిగా ప్రచురిస్తాం. ఇప్పటికైనా ఎవరు నాయకుడు, ఎవడు ఆటలో అరటిపండు, ఎవడు నమ్ముకుంటే పార్టీ బతుకుతుంది, ఎవరిని నమ్ముకుంటే కష్టపడ్డ కార్యకర్తలకు న్యాయం జరుగుతుంది, ఎవరి కి పెత్తనం ఇస్తే పుల్లంపేట మండలం బాగుపడుతుందో నియోజకవర్గం మంచి నిర్ణయం తీసుకోవాలని, ఇలాంటి వ్యక్తుల వల్ల ఒక్క ఓటు రాకపోగా పార్టీ కార్యకర్తలతో పాటు, సానుభూతిపరులు కూడా దూరమయ్యే అవకాశం మెండుగా ఉంది. మరి కష్టపడ్డ తెలుగు తమ్ముళ్లకు పెత్తనం ఇస్తారో లేక భజనపరులకు నమ్మి అప్రతిష్ట మూట కట్టుకుంటారో వేచి చూడాలి.





## సానిపాయి గంగమ్మ తల్లిని దర్శించుకున్న చమర్తి

**(మొదటి పేజీ తరువాయి)**కృప ఈ ప్రాంత ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని చమర్తి అమ్మవారిని వేడుకున్నారు. తెలుగు దేశం పార్టీ నాయకుల ఆహ్వానం మేరకు పలుచోట్ల సానిపాయిలోవిందుకు హాజరై ముందుగా వెంకటేష్ బాబు. టిడిపి సీనియర్ నాయకులు జయరాం యాదవ్. నేతి వెంకటరమణ మరియు గ్రామ టిడిపి కమిటీ అధ్యక్షుడు శివ, సూరి పలువురి ఇంటి దగ్గరకు చేరుకొని వారిని ఆత్మీయంగా పలకరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొనడం జరిగినది.





# DSC/TET తెలుగు సాహిత్యం

## సాహిత్య విమర్శ

(గత సంచిక తరువాయి.....)

**కవి, కావ్యం నిర్వచనాలు , కావ్య హేతువులు:**

(SA/TGT యూనిట్ 3 & PGT యూనిట్ 8)

**కావ్య హేతువులు :**

- ప్రకృతిలో గాని ప్రపంచంలో గాని కారణం లేకుండా ఏ కార్యం జరగదు. ప్రతీదీ హేతుబద్ధంగానే జరుగుతుంది. కవిత్వం పుట్టుక కూడా అంతే. భారతీయ అలంకారికులు ప్రతిభ, వ్యుత్పత్తి, అభ్యాసం అనే మూడింటిని కావ్య హేతువులుగా పేర్కొన్నారు.

1) **ప్రతిభ :** మమ్మటుడు, రాజశేఖరుడు ప్రతిభను 'శక్తి' అన్నారు. అభినవ గుప్తుడు ప్రతిభ అన్నాడు. భట్టతౌతుడు నవనవోన్మేషశాలిని అయిన ప్రజ్ఞయే ప్రతిభ అని చెప్పాడు. ఈ ప్రజ్ఞ లేకపోతే ఒక వ్యక్తి గొప్ప కావ్యాన్ని రచించలేడు. శక్తి, ప్రజ్ఞ, ప్రతిభ అన్నవి పర్యాయపదాలు. జగన్నాథ పండితరాయలు ఈ ప్రతిభకు రెండు కారణాలను నిరూపించాడు.

   1) వ్యుత్పత్తి అభ్యాసాల వల్ల ఏర్పడిన ప్రతిభ.

   2) దేవతానుగ్రహం వలన ఏర్పడిన ప్రతిభ అని వాటిని వింగడించాడు.

   'రచయిత చైతన్యం కేవలం భౌతిక జగత్తును ప్రతిఫలించదు. దానిని సృష్టించదు' అంటాడు లెనిన్. ఇందుకు ప్రతిభ ప్రధాన కారణం.


2) **వ్యుత్పత్తి:** కవి స్థల కాలబద్ధమైన జీవితాన్ని అనుభవించి, అధ్యయనం చేసి పొందే జ్ఞానం వ్యుత్పత్తి. కవి అధ్యయనం ద్వారా అనేక సామాజి కాంశాలను అర్థం చేసుకుంటాడు. శాస్త్రాలను తెలుసుకుంటాడు. సాహిత్యరహస్యాలను అవగతం చేసుకుంటాడు. భాషా పాటవం సంపాదిస్తాడు. ఇవన్నీ కలిసి వ్యుత్పత్తి అవుతాయి. కవికి ఇతర కళల పరిజ్ఞానం ఉండడం కూడా మంచిది. గుడ్ హార్ట్ రెండెల్ "Some general knowledge of all the Art is soil in which particular knowledge is any one of them should be painted if it is to flourish and bear fruit" అని సూచించాడు. రచనకు రక్తమాంసాలు చేకూర్చి ఒక రూపాన్ని సంతరింపజేయడానికి ప్రతిభతో పాటు వ్యుత్పత్తి కూడా అవసరం.

3) **అభ్యాసం :** అభ్యాసం కూసు విద్య అని సామెత. 'అనగననగ రాగమతిశయిల్లుచునుండు' అన్నాడు వేమన. 'సాధనమున పనులు సమకూరు ధరలోన' అన్నది మరోసూక్తి. కావ్యరచనలో నిరంతర అభ్యాసం కవిని ఉత్తమ కావ్య నిర్మాణదక్షుని చేస్తుంది. సాధారణ జీవితంలోనే సాధన జీవితానికి సానబెడుతుంది. కావ్య రచనా విషయంలోనూ అంతే.

- కావ్య సృష్టికి కవికి స్వతహాగా ప్రతిభ ఉంటే వ్యుత్పత్తి, అభ్యాసాలు దానిని మెరుగుపరచుకోవడానికి అవసరం అవుతాయి. కేవలం ప్రతిభ ఉండి మిగతా రెండు లేకపోయినా, వ్యుత్పత్తి, అభ్యాసాలుండి ప్రతిభ లేకున్నా కావ్యనిర్మాణం జరగదు.

**కావ్య ప్రయోజనాలు:**

- భారతీయ అలంకారికులు కావ్య ప్రయోజనాలను రెండు రకాలుగా వర్గీకరించారు. అవి...
  1) ఆనందం/ఆహ్లాదం
  2) ఉపదేశం/సందేశం
- అలంకారీకులు కావ్యానందాన్ని 'బ్రహ్మానందం'తో పోలుస్తారు.
- వేదాల్లో ఉపదేశం 'శబ్ద ప్రధానమై ప్రభుసమ్మితం'గా ఉంటుంది.
- కావ్యాల్లో ఉపదేశం 'ఉక్తిలాలిత్యమై కాంతా సమ్మితం'గా ఉంటుంది.
- వినోదం/ఆనందం/ఆహ్లాదం కావ్య ప్రయోజనం:
- భామహుడు-భామహాలంకారం: "ధర్మార్థ కామ మోక్షేషు..... కీర్తిం ప్రీతించ పాదు కావ్య నిషేవణమ్"
- అభినవగుప్తుడు: "చతుర్వర్గ వ్యుత్పత్తే రపిత ఆనంద ఏవ పార్యంతికం ఫలమ్"
- అభినవగుప్తుడు: "ప్రీతిరేవ ప్రధానమ్ కావ్యమ్"



- ఆనందవర్ధనుడు: "సహృదయ హృదయాహ్లాది శబ్దార్థ మయత్వమేవ కావ్యలక్షణం"
- ఆనందవర్ధనుడు: "సన్నదయ జనమనః"
- ముమ్మటుడు-కావ్యప్రకాశం: "కావ్యమ్ యశసేర్థకృతే... సద్యః పర నిర్వితి....."
- తిక్కన-భారత విరాటపర్వం: "భారతామృతం కర్ణ పుటంబుల... ఆంధ్రావళి మోదముం బోరయునట్లుగా"
- భరతుడు-నాట్యశాస్త్రం: "ధర్మము, కావ్యము, ఉత్సాహము, హితోపదేశం, మిశ్రమము"లు కావ్య ప్రయోజనాలు. ఇక్కడ మిశ్రమము అనగా 'ఆనందరూపకం'.
- ఉపదేశం/సందేశం కావ్య ప్రయోజనం:
- భరతుడు నాట్యశాస్త్రంలో: "పామరజన హితార్థం నాట్యశాస్త్రం","సదాచారోపాదేశం కావ్యప్రయోజనం"
- నన్నయ భారతావతారిక: "తెనుంగునన్ నన్నయభట్టు మహాభారత సంహితారచన బంధురుడయ్యె జగద్ధితంబుగన్"
- నన్నయ ఆంధ్రశబ్దాచింతామణి: "విశ్వశ్రేయః కావ్యమ్"
- రామరాజభూషణుడు:"కాంతాసమ్మితమైన ఉపదేశం" కావ్యలక్షణం.
- జాన్ మిల్టన్: కావ్య ప్రయోజనం "ఉపదేశమే ప్రధానం"
- హేమచంద్రుని కావ్యానుశాసనం: "కావ్యమానందదాయ యశసేకాంతా తుల్యతమోపదేశాయ చ" అనగా కావ్యానికి వినోదం మరియు ఉపదేశం రెండూ ప్రధానమే.

**కావ్య సంప్రదాయాలు:**

**1. రస సంప్రదాయం:**

- భరతుడు నాట్యశాస్త్రంలో రససంప్రదాయంను ప్రతిపాదించాడు (క్రీ.పూ. 5వ శతాబ్దం)
- మొట్టమొదటి అలంకార శాస్త్ర గ్రంథం - నాట్యశాస్త్రం.
- "రస్యతే ఇతి రస:" రససూత్రం గురించి మొట్టమొదట చెప్పిన అలంకారీకుడు
- భరతుడు నాట్యశాస్త్రంలో 4 అలంకారాలను పేర్కొన్నాడు. (ఉపమ, రూపక, దీపక, యమకాలంకారాలు)

**2. అలంకార సంప్రదాయం:**

- భామహుడు కావ్యాలంకారములో అలంకార సంప్రదాయాన్ని ప్రతిపాదించాడు. (క్రీ.శ. 6వ శతాబ్దం)
- భామహుడు మొత్తం 38 అలంకారములను చెప్పాడు. (2 శబ్దాలంకారాలు, 36 అర్థాలంకారాలు)
- "వక్రోక్తియే సర్వాలంకార బీజం" - భామహుడు
- "ఉపమ సర్వాలంకార బీజం" - వామనుడు
- "అతిశయోక్తి సర్వాలంకార బీజం" - ముమ్మటుడు

**3. గుణ సంప్రదాయం:**

- దండి తన 'కావ్యదర్శనం' లో గుణసంప్రదాయాన్ని ప్రతిపాదించాడు. (క్రీ.శ. 6వ శతాబ్దం)
- దశవిధ గుణములను పేర్కొన్నాడు. (శ్లేష, ప్రసాదము, సమత, మాధుర్యము, సుకుమారత, అర్థ వ్యక్తి, ఉదారత, ఓజస్సు, కాంతి, సమాధి)

**4. రీతి సంప్రదాయం:**

- వామనుడు తన 'కావ్యాలంకార సూత్రవృత్తి' లో రీతి సంప్రదాయాన్ని ప్రతిపాదించాడు. (క్రీ.శ. 8వ శతాబ్దం)
- "రీతిరాస్య కావ్యస్య" అని వామనుడు నిర్వచించాడు
- రీతి అనగా విశిష్టమైన పదరచన
- వామనుడు మూడు రీతులను పేర్కొన్నాడు (వైదర్భి, గౌడ, పాంచాలి రీతులు)
- వైదర్భి రీతి: దశగుణాలకు సమప్రాధాన్యం ఉంటుంది. సరళంగా, సుభార్థకంగా రచన ఉంటుంది.
- గౌడ రీతి: పరుషాక్షరములతో కూడిన రీతి. కఠినత్వంతో కూడిన రచన, ఓజో, కాంతి గుణములతో ఉంటుంది.
- పాంచాలి రీతి: వైదర్భీ - గౌడ రీతుల మేళవింపు. కొంత పరుషం మరికొంత సరళమ్ తో కూడిన రచన.

**5. ధ్వని సంప్రదాయం:**

- ఆనందవర్ధనుడు 'ధ్వన్యాలోకము' న ధ్వని సంప్రదాయాన్ని ప్రతిపాదించాడు (క్రీ.శ. 9వ శతాబ్దం)
- ఆనందవర్ధనుడు 1326 ధ్వని భేదాలను పేర్కొన్నాడు.
- ఈ ధ్వన్యాలోకమునకు వ్యాఖ్యాన గ్రంథం - అభినవ గుప్తుని 'లోచనం.'
- "ధ్వనిః కావ్యజీవితమ్" అని చెప్పినవాడు - ఆనందవర్ధనుడు
- 'అర్థం' వ్యంగ్యప్రధానమైన కావ్యం 'ధ్వనికావ్యం'.
- 'వ్యంగ్యం' అప్రధానంగా ఉన్న కావ్యాన్ని 'గుణీభూత వ్యంగ్యకావ్యం' అంటారు. దీన్నే 'మధ్యమ కావ్యం' అంటారు.
- 'వ్యంగ్యం' స్పర్శ లేని కావ్యాన్ని 'చిత్రకావ్యం' అంటారు.
- ఆనందవర్ధనుడు తన 'ధ్వన్యాలోకము' న మూడు రకాల ధ్వనులను పేర్కొన్నాడు.

అవి: 1. వస్తు ధ్వని, 2. రస ధ్వని, 3. అలంకార ధ్వని

- రస ధ్వనికి ప్రాధాన్యమిచ్చిన అలంకారీకుడు - అభినవగుప్తుడు
- మహిమభట్టు ఈ ధ్వనివాదమును ఖండిచాడు.
- కావ్యానికి ఆత్మ ధ్వని అని పండితుల అభిప్రాయం.

**6. వక్రోక్తి సంప్రదాయం:**


- కుంతకుడు తన వక్రోక్తి జీవితంలో వక్రోక్తి సంప్రదాయాన్ని ప్రతిపాదించాడు (క్రీ.శ.925-1025)
- 'అలంకారాలన్నీ వక్రోక్తులే' అని కుంతకుడు పేర్కొన్నాడు.
- "వక్రోక్తి కావ్యజీవితామ్" అన్నవారు -కుంతకుడు.
- కుంతకుడు 6 రకాల వక్రోక్తులను పేర్కొన్నాడు. (వర్ణ విన్యాసం, పదపూర్వార్థ, పద ఉత్తరార్థ, వాక్య, ప్రకరణ, ప్రబంధ వక్రతలు)

**7. ఔచిత్య సంప్రదాయం:**

- క్షేమేంద్రుడు తన ఔచిత్య విచార చర్చలో ఔచిత్య సంప్రదాయాన్ని ప్రతిపాదించాడు. (11వ శతాబ్దం)
- "ఔచిత్యం రససిద్ధస్య స్థిరం కావ్యస్య జీవితమ్" - క్షేమేంద్రుడు.

**8. అనుమితి సంప్రదాయం:**

- మహిమభట్టు తన 'వ్యక్తివివేకం' లో అనుమతి సంప్రదాయంను ప్రతిపాదించాడు.
- ఆనందవర్ధనుని ధ్వన్యాలోకమునకు ఖండన గ్రంథం - వ్యక్తివివేకం.
- మహిమభట్టు సిద్ధాంతం 'అనుమానం' పై ఆధారపడి ఉంటుంది.
- మహిమభట్టు ప్రకారం శబ్దార్థాలు రెండూ కావ్య శరీరం.



సుమన్ శేపాన, (ఎం.ఏ, బి.ఎడ్),
విషయ నిపుణులు
శ్రీకాకుళం జిల్లా.

**రచనలకు ఆహ్వానం**

పోటీ పరీక్షలకు అత్యుత్తమ మెటీరియల్, గైడెన్స్ అందిస్తూ 'ప్రజ్ఞ' విద్యార్థుల మన్ననలందుకుంది. 'ప్రజ్ఞ'ను మరింత ఉపయోగకరంగా తీర్చి దిద్దేందుకు అధ్యాపకులు, ఔత్సాహికుల నుంచి రచనలను (మెటీరియల్) ఆహ్వానిస్తున్నాం. ఏపీపీఎస్సీ , టీజీపీఎస్సీ, ఆర్ఆర్బీ, ఎస్ఎస్సి, బ్యాంక్, డీఎస్సీ తదితర పోటీ పరీక్షల మెటీరియల్‌ను సులభరీతిలో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా రాయగల అధ్యాపకులు మెటీరియల్‌ను 'ప్రజ్ఞ' ఇమెయిల్ (suryaapragna71@gmail.com)కు లేదా 7288890072 వాట్సప్ నెంబరుకు పంపవచ్చు. రచనతో పాటు ఫోటో, ఫోన్ నెంబర్, అడ్రస్ తదితర వివరాలను జత చేయాలి.

# వక్ఫ్ (సవరణ )చట్టం 2025 గోడపత్రాల విడుదల



**రాజంపేట,మేజర్ న్యూస్ :** రాజంపేట లోని బిజెపి కార్యాలయంలో వక్ఫ్ సవరణ చట్టం 2025 గోడపత్రాలను విడుదల చేసి అనంతరం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూదేశంలో దశాబ్దాలుగా పేద, బడుగు, బలహీన ముస్లింలు, ముస్లిం మహిళలు,వితంతు మహిళలు ముస్లిం యువతకి లిజరుగుతున్న అన్యాయాన్ని సరిచేయడానికే వక్ఫ్ చట్టం 2025 ప్రధాని మోడీ తీసుకురావటం జరిగిందని.వారు తెలియజేశారు.ముస్లింలు తమ తదనంతరం తమ ఆస్తులను పేద ముస్లిం ప్రజలకు విద్య వైద్యం ఉపాధి కోసం అల్లాకు రాసి ఇచ్చే ఆస్తులను వక్ఫ్ అంటారని, అయితే ఈ ఆస్తుల నిర్వహణను చూసే ముతవలిలుఈ ఆస్తులను పర్యవేక్షించి తద్వారా వచ్చినటువంటి ఆదాయాలను పేద ముస్లిం ప్రజలకు అందించడంలో విఫలమవుతున్నారని అందుకే బోర్డును పటిష్ట పరిచే విధంగా మోడీ చట్టసవరణ జరిగిందని వారు తెలియజేశారు.వక్ఫ్ బోర్డు ఒక రాజ్యాంగ ప్రతిపత్తిని కలిగిన సంస్థ కాదని ముస్లింల ధార్మిక సంస్థ

### పోతుగుంట రమేష్ నాయుడు

కాదని కురాన్ లో చెప్పినటువంటి సంస్థ కాదని,వక్ఫ్ వేరు, వక్ఫ్ బోర్డు వేరని ఇది కేవలం పరిపాలన చేసే సంస్థ అని ,వక్ఫ్ చట్టం ప్రకారము వక్ఫ్ ఆస్తుల నిర్వహణ సక్రమంగా, చట్టబద్ధంగా జరుగుతుందా లేదని పర్యవేక్షించేటువంటి ఇది ఒక స్టాట్యుటరీ బాడీ మాత్రమేఅని, ఈ బాడీ ముస్లిం వర్గాల సంక్షేమ%శీ% కొరకు, పేదల కొరకు ఉద్దేశించిన భూమిని రియల్ ఎస్టేట్ వ్యాపారం గాను, రాజకీయ నాయకులకు ఆదాయ వనరుగాను, ఉపయోగపడుతుందే గాని వక్స్ ఆస్తులు సామాన్య ముస్లింలకు మౌలిక సౌకర్యాలు కూడా ఏర్పాటు చేయడంలో విఫలమైందని,80 శాతం వక్ఫ్ ఆస్తులు అవినీతి, అక్రమ కబ్జాలకు గురి అయ్యాయని మరియు దేశంలోని అనేక రాష్ట్రాలలో ముస్లింల ఆస్తులతో పాటు, క్రిస్టియన్ల, హిందువుల మరియు సిక్కుల దేవాలయ ఆస్తులు మరియు వ్యక్తిగత వ్యక్తుల యొక్క ఆస్తులు కబ్జా చేయబడ్డాయని, సుమారుగా 16 వేల కోట్ల రూపాయల పైన ఆదాయం వస్తే,కేవలం సుమారుగా 166 కోట్ల రూపాయలను మాత్రమే ఆదాయంగా చూపించారని, దేశ విభజనకు ముందు 50వేల ఎకరాలు మాత్రమే కలిగి ఇప్పుడు 9:30 లక్షల ఎకరాల భూమికలిగిఉన్నదని,సుప్రీంకోర్టులోసుమారుగా130 ప్రజా ప్రయోజన వ్యాజ్యాలు పెండింగ్ లో ఉన్నాయని, సుప్రీంకోర్టు కేంద్రాన్ని ప్రశ్నించగా అప్పుడు కేంద్ర ప్రభుత్వం సచార్ కమిటీ ద్వారా పై విషయాలను అన్నిటిని తెలుసుకొని కేంద్ర ప్రభుత్వం కోర్టుకు తెలియజేయడం జరిగినదని, ఈ విషయాలు ఆధారంగా కేంద్ర ప్రభుత్వం 2025 వక్ఫ్ చట్ట సవరణ తీసుకొచ్చిందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వివి రమణ, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గాదెల శ్రీనివాసులు, పట్టణ ప్రధాన కార్యదర్శి జీకే నాగరాజు, పట్టణ కార్యదర్శి ఎన్ గిరీష్, బీజేవైఎం మండల అధ్యక్షులు పత్తిపాటి నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రస్తుతం టెక్నాలజీలో ట్రెండ్ సృష్టిస్తున్న మెషిన్ లర్నింగ్

### – ఈఈఈ కోర్సుతో పుష్కలమైన ఉద్యోగ అవకాశాలు – మిట్స్ కళాశాలలో జాతీయస్థాయి టెక్నికల్ సింపోసియం



**కురబలకోట,మేజర్న్యూస్ :** మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు ఈఈఈ విభాగం వారు జాతీయ స్థాయిలో టెక్నికల్ సింపోసియంను ఏర్పాటు చేసినారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కర్ణాటక,బెంగుళూరు నగరంలోని ఎదుట్యూర్ సిటీఓ వినోద్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టెక్నాలజీలో ప్రస్తుతం ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ మరియు మెషిన్ లెర్నింగ్ ఒక ట్రెం డును సృష్టిస్తోందన్నారు.ఈ టెక్నాలజీని మనం ఎలక్ట్రికల్ రంగానికి ఎలా ఉపయోగపడుతుందనే విషయాన్నీ తెలుసుకొని పరిశోధనలు చేయాల న్నారు.విద్యుత్ రంగంలో మెరుగైన ఉద్యోగాలు సంపాదించాలనుకునే వారికి ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ (ఈఈఈ) ఒక మంచి బ్రాంచ్ అని చెప్పవచ్చునన్నారు. భవిష్యత్తుకు భరోసాను ఇస్తున్న బ్రాంచ్ల్లో ఈఈఈ ఒకటని,విద్యుత్ ఉత్పత్తి అనేది సోలార్,విండ్, వాటర్, మొదలైన వాటిద్వారా విద్యుచ్ఛక్తి ఉత్పత్తి జరుగుతున్నదని,వాటితోపాటు ఎలక్ట్రి కల్ పరికరాల డిజైనింగ్,తయారీ,టెస్టింగ్ మొదలైనవి ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీర్ల ప్రధాన లక్ష్యమన్నారు.భారీఎత్తున ఉద్యోగావకాశాలు కల్పించే రంగాల్లో పవర్ రంగం ఒకటి అని అన్నారు.పవర్ జనరేషన్, ఎలక్ట్రానిక్స్,టెలీ కమ్యూనికేషన్,కంప్యూటర్స్ అండ్ కంట్రోల్ సిస్టమ్, బయో మెడికల్ రంగాల్లో విస్తృత అవకాశాలు లభిస్తున్నాయని, ఇవేకాకుండా పవర్ ప్లాంట్లు,ఎలక్ట్రికల్ సబ్స్టేషనల్లో పవర్ డిస్ట్రిబ్యూషన్ విభాగాల్లో సైతం కొలువులను సంపాదించవచ్చు నన్నారు.ప్రాజెక్ట్ ఇంజనీర్, ఇంజనీరింగ్ స్పెషలిస్ట్,చీఫ్ ఇంజనీర్, సాఫ్ట్వేర్ ఇంజనీర్ ,రిలయబిలిటీ ఇంజనీర్,డెవలప్మెంట్ ఇంజనీర్, సిస్టమ్ డిజైన్ ఇంజనీర్,టెస్ట్ ఇంజనీర్ సహా వివిధ అనుబంధ విభాగాల్లో ఈఈఈ విద్యార్థులనునియమించుకుంటారని,వివిధసంస్థలలో ఇంటెర్న్షిప్ అవకాశాలుకూడాఉన్నాయన్నారు.ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్,విభాగాధిపతిడాక్టర్పవన్కుమార్తదితరులు పాల్గొన్నారు.

# పాస్టర్లకు పుట్టినరోజు కానుక అందించిన సీఎం చంద్రబాబు

### – ఎమ్మెల్యే జహాకి గ్లోరీ పాస్టర్ అసోసియేషన్ సభ్యులు కృతజ్ఞతలు

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** ఏపిలో ఉమ్మడి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాల అమలులో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,మంత్రి నారా లోకేష్ బాబులు ఏపీలోని పాస్టర్లకు గౌరవ వేతనం వారి అకౌంట్లో 7 నెలలకుగాను నెలకు రూ.5 వేల చొప్పున జమ చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో సోమవారం గ్లోరీ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బోనసి జాన్ బాబు ఆధ్వర్యంలో మదనపల్లి ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషాను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా,పుష్ప గుచ్ఛంతో సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జహా మాట్లడుతూ గుడ్ ఫ్రైడే,ఈస్టర్ పర్వదినాలను పురస్కరించుకుని మరియు ముఖ్యమంత్రి చంద్రబాబు పుట్టినరోజు కానుకగా పాస్టర్లకు 7 నెలల వేతనాలను వారి ఖాతాలలో జమచేసి మరోసారి గొప్ప మనసును చాటుకున్నారన్నారు.క్రిస్టియన్ల సంక్షేమానికి సీఎం చంద్రబాబు నాయుడు కట్టుబడి పనిచేస్తున్నారన్నారు.గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా క్రైస్తవుల అభ్యున్నతికి కృషి చేస్తూ తాను క్రైస్తవుల పక్షపాతినని మరోసారి రుజువు చేశారు.అనంతరం జాన్ బాబు



మాట్లాడుతూపేద పాస్టర్ల బాధలను అర్థం చేసుకొని సీఎం చంద్రబాబు నాయుడు తన పుట్టినరోజున ఖాతాల్లోకి వేతనాలు జమచేసి వారి జీవితంలోవెలుగులునింపారని కొనియాడారు.అటు సీఎం చంద్రబాబు నాయుడు,ఇటు మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా క్రిస్టియన్లకు నిస్వార్థమైనసేవలుఅందిస్తున్నారని కితాబునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాస్టర్ జయ కుమార్,పాస్టర్ దేవకుమార్,పాస్టర్ దేవమణి,అష్ట రవి నాయక్,పాస్టర్ శ్యామ్యూల్,పాస్టర్ శామ్సన్,జోసెఫ్, పద్మ,రేచల్ ,ప్రేమమ్మ, ఆలస్యమ్మ మరియు క్రైస్తవులు పాల్గొని ఉన్నారు.

# ప్రజల ఫిర్యాదులను నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలి



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులను నిర్ణీత గడువు లోగా పరిష్క రించాలని జిల్లా ఇంచార్జి ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) వెంకటాద్రి పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఇంచార్జి ఎస్పీ ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ (పరిపాలన) ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ప్రజల నుండి అదనపు ఎస్పీ నేరుగా ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను ముఖాముఖి మాట్లాడి అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులను సంబంధిత పోలీస్ అధికారులకు అప్పగించి సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు.వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు మొదట ప్రాధాన్యత నిస్తూ సత్వరమే సమగ్ర విచారణ జరిపి, వారి సమస్యలను పరిష్కరిస్తామని అదనపు ఎస్పీ తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లో, సర్కిల్ కార్యాలయాలు, సబ్ డివిజన్కార్యాలయాలలోఫిర్యాదు చేయవచ్చని సూచించారు. సదరు ఫిర్యాదులను ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో సత్వర న్యాయం చేయడం జరుగు తుందని, జిల్లా అదనపు ఎస్పీ వెంకటాద్రి తెలిపారు.

# సీతారాముల కళ్యాణం సకల శుభాలకు సోపానం

### – అప్పకొండయ్యగారిపల్లెలో నిర్వహించిన సీతారాముల కళ్యాణంలో శ్రీకాంత్ రెడ్డి



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** సీతారాముల కళ్యాణం సకల శుభాలకు సోపానమని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి అన్నారు.లక్కిరెడ్డిపల్లె మండలంఅప్పకొండయ్యగారిపల్లె గ్రామం అప్పకొండయ్య గారిపల్లె లో సోమవారం నిర్వహించిన సీతారాముల కళ్యాణంలో శ్రీకాంత్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు గావించారు.ఆలయ పూజారులు తీర్థ ప్రసాదాలు అందించి దుస్సాలువతో సత్కరించారు. సీతారాముల కరుణా కటాక్షాలతో వర్షాలు సంవృద్ధిగా కురిసి ప్రజలు, రైతులు సుభిక్షంగా ఉండాలని శ్రీకాంత్ రెడ్డి ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి సమరసింహా రెడ్డి ,స్థానికవైఎస్ఆర్ సిపినాయకులుమనోహర్రెడ్డి, చంద్రమోహన్ రెడ్డి,ఓబుల్ రెడ్డి,బాల భాస్కర్, హరినాథ, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ ఆదర్శ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఏఎంఓ కృష్ణవేణి

**కేవి పల్లి మేజర్న్యూస్ :** కంభం వారి పల్లి స్థానిక ఆదర్శ పాఠశాలలో సోమవారం న జరిగి నటువంటి ప్రవేశ పరీక్ష నిర్వహణ సంబంధించి ఏ ఎం ఓ కృష్ణవేణి ఆకస్మిక తనిఖీ చేశారు. పరీక్ష ఏర్పాట్లను పరిశీలించి సంతృప్తివ్యక్తం చేశారు. ఇంటర్మీడియట్ ఫలి తాలపై ఆరా తీసి ఫెయిల్ అయినటువంటి విద్యార్థులకు తప్పకుండా వేసవి సెలవుల్లో రెమెడియన్ క్లాసులుసబ్జెక్ట్టీచర్లు నిర్వహించా లని సూచనలు చేశారు. ఈరోజు జరిగిన ప్రవేశపరీక్షకు 109 మంది విద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకోగా 102 మంది పరీక్షకు హాజరై ఏడు మంది విద్యార్థులు గైరహాజరు అయినట్లు ప్రిన్సిపాల్ ఎం రెడ్డి ప్రదీప్ ఒక ప్రకటనలో తెలిపారు.



# డ్రైవర్ యూనియన్ గుర్తింపు కార్డులు పంపిణీ




**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువు మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో సోమవారం డ్రైవర్ అసోసియేషన్ నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ములకలచెరువు మార్కెట్ కమిటీ కార్యదర్శి బి నవీన్ కుమార్ రెడ్డి,హ్యూమన్ రైట్స్ వేణుగోపాల్ రెడ్డి, తోట గిరిధర్, మండి యజమానులు గోవింద నాయుడు, బాబు నాయుడు, సిపిఐ నాయకులు అంజనప్ప, బుల్లెట్ విజయ్ కుమార్, మంత్రాలు రమణ, బాబు, ఆధ్వర్యంలో డ్రైవర్ యూనియన్ గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రైవర్ యూనియన్ గుర్తింపు కార్డులు చేయడం అంటే, డ్రైవర్ల యూనియన్లు వారి సభ్యులకు గుర్తింపు కార్డు ఉంటే ప్రభుత్వం అందించే పథకాలు, ప్రమాద బీమాలు వారికి వర్తిస్తాయి. ఈ గుర్తింపు కార్డులు డ్రైవర్లు తమ యూనియన్ సభ్యులు అని నిర్ధారించడానికి మరియు వారికి యూనియన్ ద్వారా అందించబడే ప్రయోజనాలను పొందడానికి ఉపయోగపడతాయి. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు రమణారెడ్డి, లక్ష్మీనారాయణ, శ్రీనివాసులు, నాగరాజు హరి, శంకర, శబరిస్, రెడ్డి భాష, నిస్సార్, అక్బర్, రమణ, ఇలియాజ్, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

# దళిత గ్రామాల చుట్టూ ఎత్తైన అడ్డుగోడలు

– తమను సామాజిక వెలివేతకు గురి చేస్తున్నారంటూ దళితులు ఆవేదన – సబ్ కలెక్టర్‌కు ఫిర్యాదు



**రాజంపేట ,మేజర్ న్యూస్** : కూచువారి పల్లె గ్రామపంచాయతీలోని డిబిఎన్ పల్లె అరుంధతివాడ, ఊటుకూరు పంచాయతీలోని డిబిఎన్ పల్లె అరుంధతి వాడలలో తమ గ్రామాల చుట్టూ అగ్రవర్ణాల వారు ఎత్తైన గోడలు నిర్మించి తమను సామాజికంగా వెలివేతకు గురి చేస్తున్నారని ఆ రెండు గ్రామాల దళిత ప్రజలు ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సబ్ కలెక్టర్ వైఖోమ్ నైదియాదేవికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు వెలగచర్ల శివయ్య మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి నేటికి 78 సంవత్సరాలు అయినప్పటికీ దళితులు అగ్రవర్ణాల వారిచే అణచివేతకు గురవుతూనే ఉన్నారని ఆవేదన చెందారు. దళితుల గాలి కూడా వారికి సోకకూడదన్న భావనతో అగ్రవర్ణాల వారు దళిత గ్రామాల చుట్టూ ఎత్తైన అడ్డుగోడలు నిర్మించి దళితులను సామాజికంగా, ఆర్థికంగా కృంగుబాటుకు గురి చేస్తున్నారని అన్నారు. ఉన్నతాధికారులు, మేధావులు దళితులకు జరుగుతున్న అన్యాయం, వివక్ష, అంటరానితనంపై గళమెత్తి అస్పృశ్యతను పారదోలాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. గ్రామస్తులు మాట్లాడుతూ అదే గ్రామానికి చెందిన చౌదరి సామాజిక వర్గానికి చెందినవారు తమకు దారి కూడా లేకుండా రోడ్డును సైతం ఆక్రమించి తమ గ్రామం చుట్టూ ఎత్తైన అడ్డుగోడలు నిర్మిస్తున్నారని, గతంలోనే గ్రామ నలువైపులా అష్టదిగ్బంధనం చేసినట్లుగా నిర్మించిన ఎత్తైన అడ్డుగోడలను నిర్మించి బయట సమాజంతో తమను వేరు చేశారని, అడ్డుగోడలను తొలగించి తమను కూడా మనుషులుగా గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు చేమూరి వెంకటేష్, వడ్డెర సంఘం నాయకులు మదనపల్లి పెంచలయ్య, గ్రామస్తులు కత్తి సుభాషిని, రమణ, వెంకటసుబ్బయ్య, రవి, బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అరవశ్రీధర్‌ను కుల అహంకారంతో మాట్లాడితే సహించేది లేదు : దళితసేన



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్** : రైల్వేకోడూరులో జనసేన పార్టీ కార్యాలయంలో నియోజక వర్గ దళిత జనసేన నాయకులు బీదం నవీన్ కుమార్, కనుపర్తి శంకరయ్య, సింగనమాల రామ్మూర్తి ఆధ్వర్యంలో పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మొన్న చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకల్లో భాగంగా మాజీ టీడీపీ ఇంచార్జ్ కార్యాలయంలో మా ఎమ్మెల్యే ని పనిమనిషి, పాలేరు అనిమాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండించారు.. తక్షణం ఈ వాక్యలను వెనుకకు తీసుకోవాలని డిమాండ్ చేశారు.. ఒక ప్రజా ప్రతినిధిపై ఇలా మాట్లాడడం మీ అహంకారధోరణి తేటతెల్లమైందన్నారు.. అక్కడే ప్రసంగించిన ఇద్దరు దళిత నాయకులు పంతగాని నరసింహప్రసాద్,యనమల భాస్కర్ లను సూటిగా ప్రశ్నిస్తూ సాటి సామాజికవర్గ నాయకుడిని అలా మాట్లాడుతుంటే ప్రశ్నించకుండా పైపెచ్చు పాదాభివందనాలు చేస్తుంటే ఎవరు పనిమనుషులో,పాలేరులో తెలిసిపోతోందని ఎద్దేవా చేశారు. మీ వెనుక ఉన్న ఫ్లెక్సీలో ఒక దళితుడి ఫోటోలేదు.. మీరేమో వేదాలు పలుకుతున్నారు.. పై విషయాలను ప్రభుత్వవిప్ అరవ శ్రీధర్ ని మాట్లాడినందుకు ప్రివిలేజ్ కమిటీ కీ ఫిర్యాదు చేస్తామన్నారు. యనమల భాస్కర్ నోరు అదుపులో ఉంచుకోవాలని మీసం, తొడలు మాట్లాడితే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు.. మాట్లాడితే చదువు, ఉద్యోగాలు అంటున్నావు ఎమ్మెల్యే ఇంజనీరింగ్ పట్టభద్రుడు అని తెలుసుకో నువ్వు ఇప్పించిన ఒక్క ఉద్యోగం చూపించగలవా నియోజక వర్గంలో కోవర్టు అనే పదానికి అర్థం తెలుసా? ఆ అర్థం తెలుసుకాబట్టే ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మిమ్మల్ని పక్కనపెట్టారు అని తెలుసుకుంటే మంచిదని హితవు పలికారు.. ఈ కార్యక్రమంలో బీదం నవీన్ కుమార్, కనుపర్తి శంకరయ్య, సింగమాల రామ్మూర్తి, పాణ్యం మణి, లింగం నరేష్, పొగడ తోటి హరిబాబు, పల్లాల పరుశురాం,గోదావివేకానంద,సిరియాలశివకుమార్,కనుపర్తివంశీ, సింగమాల శివశంకర్, తిప్పన నరసింహ, కొరముట్ల బన్నీ, పాల్గొన్నారు.

# పట్టణంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చొరవ చూపండి

– మునిసిపల్ అధికారులకు ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆదేశం



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రతి సోమవారం ప్రభుత్వ కార్యాలయాల వద్ద నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం మునిసిపల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ఎమ్మెల్యే ఎమ్మెల్యే షాజహాన్ బాషా హాజరై అర్జీదారుల నుండి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా ముందు జాగ్రత్తచర్యలుచేపట్టడంజరిగిందని, ఎక్కువగావీధిలైట్లు,తాగునీటిసమస్య మీద వినతులు వస్తున్నా యని వాటిపైన ప్రత్యేక శ్రద్ధపెట్టి పరిష్కరించే దిశగా ప్రయత్నం చేయాలని మున్సిపల్ అధికా రులకు సూచిం చారు. అదేవిధంగా ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించాలనిసూచించారు. కార్యక్రమం లో టిడిపి నాయకులుజంగాల వెంకటరమణ, ఇంతియాజ్,మున్సిపల్‌కమిషనర్‌పమీల, డిఈ, ఆర్. ఐఇతరమున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలకు వెయింగ్ స్కేల్స్ వితరణ

– యంగ్ ఇండియా సేవా పౌండేషన్ అధ్యక్షులు తగాది రాజశేఖర్ వెల్లడి



**బి.కొత్తకోట, మేజర్ న్యూస్** : యంగ్ ఇండియా సేవా పౌండేషన్ ఆధ్వర్యంలో నిర్విరామంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకులు తగాది రాజశేఖర్ తెలిపారు. సోమవారం పెద్దతిప్పసముద్రం మండలం,కందుకూరు సెక్టారులోని 48 అంగన్వాడీ కేంద్రాలకు ఫౌండేషన్ జాయింట్ సెక్రటరీ మిండిగళ్ళు లక్ష్మణ్,సభ్యులు కళ్లకింద రామాంజులు దాతల సహకారంతో డిజిటల్ వెహింగ్ స్కేల్స్ అందజేయడం జరిగిం దన్నారు. అంగన్వాడి కేంద్రాలకు ఇవి ఎంతో ఉపయోగపడతాయన్నారు. వెహింగ్ స్కేల్స్ అందజేసిన దాతలకు,సహకరించిన యంగ్‌ఇండియాఫౌండేషన్‌సభ్యులకు అంగన్వాడి కార్యకర్తలు కృతజ్ఞతలు తెలి పారు. ఈ కార్యక్రమంలో యంగ్ ఇండియా సేవా ఫౌండేషన్ సోషల్ మీడియా సభ్యులు రెడ్డిబాషా, సూరి,చరణ్,అనిల్,వేణు,జి. రవి, సూపర్వైజర్స్ విజయవాణి, భవాని స్థానిక సర్పంచ్ శంకర,స్కూల్‌కమిటీ చైర్మన్‌నరసిం హులు, స్థానికులుతలారి,మంజునాథ్,గిరి స్వామి, శంకరపోలీస్‌సిబ్బందిబావాజన్ పాల్గొన్నారు.

# సానిపాయి శ్రీ శ్రీ శ్రీ గంగమ్మ జాతరలో పాల్గొన్న యల్లటూరు శివరామరాజు

**వీరబల్లి మేజర్ న్యూస్ :** ఉమ్మడి కడప జిల్లా రాజంపేట నియోజకవర్గం, వీరబల్లె మండలం, సానిపాయి శ్రీ శ్రీ శ్రీ గంగమ్మ జాతర సందర్భంగా గ్రామస్థులు, జనసేన నాయకులఆహ్వానంమేరకుజనసేన నాయకులు యల్లటూరు శివరామరాజు పాల్గొని అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నేతి రామ్ మోహన్, నేతి రాచయ్య,మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, జనసేన పట్టణ నాయకులు మామిళ్ల రవి, తోట శివశంకర్, వినోద్ వర్మ, చింతల శివ, శివ శంకర్ రాజు తదితరులు పాల్గొన్నారు.



# పట్టణ పరిశుభ్రతకు దుకాణదారులు,ప్రజలు సహకరించాలి

– పట్టణంలో ప్లాస్టిక్ వినియోగం పూర్తిగా నిషేధం – కమిషనర్ జీవి పల్లవి అవగాహన



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టము 1965లోని సెక్షన్ 288,360,361,364లను గురించి ప్రజారోగ్య చట్టము 1935 నందలి సెక్షన్ 51,25 134లను అనునుసరించి బి.కొత్తకోట నగర పంచాయతీలో ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు,సింగల్ యూస్ టీ కప్పులు మరియు ప్లాస్టిక్ కప్పులు పూర్తిగా నిషేదించడమైందని కమిషనర్ జీవి పల్లవి సోమవారం ప్రజలు,దుకాణదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మీ ఇంటి నుండి వచ్చు వ్యర్థ పదార్ధములను రోడ్లపైన,కాలువలందు వేయుట మీ హోటల్ నుండి వచ్చు వ్యర్థ పదార్ధములను రోడ్లపైన,కాలువలందు వేయుట మీ వ్యాపారము నుండి వచ్చు వ్యర్థ పదార్ధములను రోడ్లపై నందు కాలువలలో, వేయుట మరియు ఇంటి కప్పులు విప్పిన బోద కసువు ఇతర చెత్త చదారములను రోడ్లు మీద వేయురాదన్నారు.అలావేసిన యెడల దుకాణాదారులకు జరిమానా విధించబడునన్నారు. అదేవిధంగా ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.కావున ప్రజలందరు వారి యొక్క చెత్తను వారి పరిసర ప్రాంతంలోని చెత్త కుండీలలో వేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ అకౌంట్ ఆఫీసర్ బి.రమాదేవి పాల్గొన్నారు.

# నూతన డీఎస్పీ ఎస్.మహేంద్రను కలిసిన పి.సురేంద్ర యాదవ్



**మదనపల్లె టౌన్,మేజర్న్యూస్ :** మదనపల్లె నూతన డీయస్పీగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఎస్. మహేంద్ర ను అన్నమయ్య జిల్లా టిడిపి బీసీ సెల్ అధ్యక్షుడు పి.సురేంద్ర యాదవ్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఇందులో భాగంగా పుష్పగుచ్ఛం అందజేసి నూతన డి.ఎస్.పికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సురేంద్ర యాదవ్ మాట్లాడుతూ మదనపల్లి డిఎస్పీగా యువ అధికారి బాధ్యతలు చేపట్టడం శుభపరిణామ మన్నారు.శాంతి భద్రతల పరిరక్షణ,నేరాల నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాలను అణచివేయ డంలో ప్రత్యేక ముద్ర వేయాలని ఆకాంక్షించారు.అనంతరం డీఎస్పీ మహేంద్ర మాట్లాడుతూ మదనపల్లి డివిజన్ పరిధిలో అందరి సహకారంతో ప్రశాంతమైన వాతావరణం నెలకొల్పడానికి కృషిచేస్తానన్నారు. నేరాలను అదుపు చేయడానికి అన్నిపార్టీల నాయకులు సహకరించాలని ఆయన కోరారు.అదేవిధంగా ప్రజలు అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండి ప్రశాంతంగా జీవించాలని సూచించారు.

# రైల్వేకోడూరు మార్కెట్ కమిటీ ఛైర్మన్‌తో శాసన మండలి ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** అన్నదాతకు అండగానిలవండి పవన్ కళ్యాణ్ నమ్మకాన్ని నిలబెట్టండి రైల్వేకోడూరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ తో శాసన మండలి ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్ జనసేన పార్టీ తరఫున నూతనంగా ఎన్నికయిన రైల్వే కోడూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పగడాల వరలక్ష్మి సోమవారం మంగళగిరి లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో శాసన మండలిలో ప్రభుత్వ విప్, జనసేన అధ్యక్షులురాజకీయకార్యదర్శిపిడుగు హరిప్రసాద్ని మర్యాదపూర్వకంగా కలిశారు. తమకు అవకాశం ఇచ్చిన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రిపవన్‌కళ్యాణ్‌కి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా హరిప్రసాద్ మాట్లాడుతూ రైతుకి కష్టం వచ్చిన ప్రతిసారి పవన్ కళ్యాణ్ అండగా నిలిచారని, ఆయన బాటలో అన్నదాతకు అండగా నిలవాలని సూచించారు. పవన్ కళ్యాణ్ మీపై ఉంచిన నమ్మకాన్ని నిలుపుకోవాలని, పార్టీకి మంచి పేరు తీసుకురావాలని కోరారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో క్వాలిఫైడ్ ఉపాధ్యాయులతో బోధన



**పుల్లంపేట, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని టీ. కమ్మపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం, పాఠశాల కమిటీ చైర్మన్ పి నాగేశ్వర్ మరియు ఉపాధ్యాయులు సోమవారం నూతన అడ్మిషన్ల కొరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. హై స్కూల్ చుట్టుపక్కల గ్రామాల్లో తిరుగుతూ విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతూ పాఠశాలల్లో క్వాలిఫైడ్ ఉపాధ్యాయులు ఉంటారని, విద్యార్థులకు నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలల్లోనే అందుతుందన్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు గట్టి పునాది ప్రభుత్వ పాఠశాలల్లోనే పడుతుందన్నారు. అంతేకాకుండా కూటమి ప్రభుత్వం అందిస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ ఉచిత భోజనం, యూనిఫామ్,పుస్తకాలు రాగి జావా, చిక్కి ఉచితంగా విద్యార్థులకు అందజేయబడుతుందన్నారు. సువిశాలమైన ఆటస్థలం ప్రభుత్వ పాఠశాలల్లోని ఉంటుందన్నారు. పదవ తరగతిలో మంచి మార్కులతో ఉత్తీర్ణులైన వారికి ట్రిపుల్ ఐటీ లో సీట్లు సులభంగా వస్తాయన్నారు. కాబట్టి విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించి వారి ఉజ్వల భవిష్యత్తుకు నాంది పలకాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం కే. బబిత,పాఠశాల కమిటీ చైర్మన్ పటం నాగేశ్వర్ ఉపాధ్యాయులు సయ్యద్ సర్తాజ్ హుస్సేన్, బాలనరసింహులు,ఆసిఫ్ భాష , శామీర్ హుస్సేన్,గిరిధర్ ప్రమీల,ప్రమీల కుమారి తదితరులు పాల్గొన్నారు.

# పండ్ల తోటల పెంపకానికి ప్రభుత్వం ప్రోత్సాహకాలు

రైతు సేవా కేంద్రాల్లో దరఖాస్తుకు అవకాశం



**రైల్వేకోడూరు మేజర్న్యూస్ :** రైల్వేకోడూరు మండలంలోని ఎంపీడీవో ఆఫీస్ నందు ఉద్యాన శాఖ మరియు జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా 2025 - 26 సంవత్సరానికి కొత్తగా పండ్ల తోటల పెంపకం కోసము అర్హులైన రైతుల నుండి దరఖాస్తుల స్వీకరణ గురించి రైతు సేవ కేంద్రం సిబ్బందికి, ఫీల్డ్ అసిస్టెంట్లకు ఎంపీడీవో ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీఓ మృత్యుంజయ రావు మాట్లాడుతూ వ్యవసాయ, ఉద్యాన సహాయకులు , ఫీల్డ్ అసిస్టెంట్లు రైతు సేవ కేంద్రం పరిధిలో కొత్తగా మామిడి, జామ, నిమ్మ, దానిమ్మ, బత్తాయి, నేరేడు, ఉసిరి, డ్రాగన్ ఫ్రూట్, అంజూర, చింత, పనస , అవకాడో, వంటి పండ్ల తోటల పెంపకానికి రాయితీ కోసం అర్హులైన రైతులను గుర్తించి, వారి నుంచి దరఖాస్తులు స్వీకరించవలసిందిగా తెలియజేశారు. అలాగే పండ్ల పెంపకం తో పాటు, పూలు పెంపకానికి, గడ్డి పెంపకానికి రాయితీ ఉంటుందని అర్హులైన రైతులు రైతు సేవ కేంద్రాల ద్వారా నమోదు చేసుకోవాల్సిందిగా కోరారు. రైల్వే కోడూరు ఉద్యానధికారి ఏం. భాస్కర్ మాట్లాడుతూ జాబ్ కార్డు లేని భూమి, నీటి వసతి కలిగిన రైతులు నూతనంగా పండ్ల తోటల పెంపకానికి ఉద్యాన శాఖ ద్వారా మొదటి మూడు సంవత్సరాలకు 40% రాయితీ అందుతుందని మరియు ఆయిల్ పామ్ పెంపకానికి ప్రభుత్వం నుంచి మొదటి నాలుగు సంవత్సరాలలో సాగు రాయుతికి హెక్టార్‌కి రూ. 21000 అలాగే అంతర పంటల సాగుకు ప్రతి సంవత్సరం హెక్టార్ కి రూ.5250 రాయితీ అందించబడుతుందని ఈ అవకాశాన్ని రైతుల సద్వినియోగం చేసుకోవాల్సిన తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ ,ఉద్యాన సహాయకులు, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

# వైసిపి యువనాయకుడు చంద్రశేఖర్ మృతి పార్టీకి తీరని లోటు

– వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ఆవేదన

మదనపల్లె రూరల్,మేజర్న్యూస్ : మదనపల్లె మండలం,పోతబోలు పంచాయతీ, దిగువ గాం డ్లపల్లి హరిజనవాడకు చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువనాయకులు చంద్రశేఖర్ గుండెపోటుతో సోమవారం మృతి చెందారు.విషయం తెలుసుకున్న నియోజకవర్గం వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ దిగువ గాండ్లపల్లి హరిజన వాడకుచేరుకునిచంద్రశేఖర్‌భౌతిక కాయానికి నివాళులర్పించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.కేవలం 29 సంవత్సరాల వయస్సులోనే చంద్రశేఖర్ మృతి చెందడం దుర దృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వైకాపా కార్యక్రమాల్లో ఎల్లప్పుడూ ముందు ఉండేవాడని,పార్టీ బలోపేతానికి అలుపెరుగని కృషి చేశాడని,అలాంటి చురుకైన యువ నాయకుడు మృతి పార్టీకి తీరని లోటన్నారు. నిస్సార్‌అహమ్మద్‌తోపాటు పోతబోలు సర్పంచ్‌ఈశ్వరయ్య,కౌన్సిలర్‌ఈశ్వర్ నాయక్, లక్ష్మీపతి, సుధాకర్,మోహన్,చిప్పిలి మల్లికార్జున రెడ్డి,గ్రానైట్ మహేష్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చంద్రశేఖర్ భౌతికకాయానికి నివాళులర్పించారు.



# నిలువ ఉంచిన మాంసం విక్రయాలతో ప్రజల ఆరోగ్యానికి ముప్పు

– లోపించిన ఫుడ్ సేఫ్టీ అధికారుల పర్యవేక్షణ – సబ్ కలెక్టరుకు పొదల నరసింహులు ఆధ్వర్యంలో వినతి



**మదనపల్లె టౌన్,మేజర్న్యూస్ :** మదనపల్లి పట్టణంలో చికెన్, మటన్ దుకాణాలతోపాటు హోటల్స్,రెస్టారెంట్ల నందు నాణ్యత లోపించిన మాంసాహార పదార్థాలను సరఫరా చేస్తుండడం వలన వినియోగదారులు,ప్రజల ఆరోగ్యంపై తీవ్రప్రభావం చూపుతోందని వాల్మీకి రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు పొదల నరసింహులు ఆందోళన వ్యక్తం చేశారు.సోమవారం గ్రీవెన్స్ సెల్ నందు వాల్మీకి రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో సబ్ కలెక్టరుకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని చికెన్,మటన్ దుకాణాలతో పాటు హోటల్లో రెస్టారెంట్లు నందు ఫ్రిజ్ లలో నిలువ ఉంచిన,నాణ్యత లోపించిన మాంసాహార పదార్థాలను వినియోగదారులకు సరఫరా చేయడం జరుగుతోందని తెలిపారు.అంతేకాకుండా నాణ్యత లేని ఆయిల్ వినియోగం ఎక్కువగా జరుగు తోందని,టీ స్టాల్స్ నందు నాణ్యతలేని టీ ఆకు వినియోగం పెరిగి పోయిందని ఆరోపించారు.ఇలాంటి సంఘటనపై ఫుడ్ సేఫ్టీ అధికారులు తనఖీలు లేకపోవడం బాధాకరమని పేర్కొన్నారు.ప్రజలు, వినియోగదారుల ఆహార భద్రతను పర్యవేక్షించాల్సిన అధికారులు తనిఖీలకు దూరంగా ఉండడాన్ని ఆక్షేపించారు.దీనిపై సబ్ కలెక్టరుకు ఫిర్యాదుచేసినట్లు తెలిపారు.తమ విజ్ఞప్తిపై సబ్ కలెక్టర్ సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతామని పేర్కొన్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం స్టేట్ యూత్ ప్రెసిడెంట్ టేకుపల్లి శ్రీనివాసులు,వాల్మీకి సంఘ నాయకులు మోహన్,రెడ్డి ఈశ్వర,గణేష్,రెడ్డెప్ప,శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పెండింగ్ బిల్లులను చెల్లించాలి




- ఉపాధి హామీపథకంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలకు అడ్డుకట్ట వేయాలి
- అక్రమాలకు సహకరిస్తున్న అధికారులు రానున్న రోజుల్లో ఎక్కడున్నా తప్పించు కోలేరు
- వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి

**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పెండింగ్ బిల్లులను త్వరితగతిన చెల్లించి కూలీలను ఆదుకోవాలని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు పనులు కల్పించి, వలసలు నివారించాలన్న ఉద్దేశ్యంతో చేపట్టిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఎన్నో అక్రమాలు చోటు చేసుకుంటున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. నాలుగు మాసాలుగా కూలీలకు బిల్లులు చెల్లించకపోవడంతో కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. దినసరి కూలీతో జీవనం సాగిస్తున్న కూలీలకు నెలల తరబడి డబ్బులు చెల్లించకపోవడంతో వారి జీవనం దుర్లభంగా మారిందన్నారు. కూటమి ప్రభుత్వం నుంచి ఎటువంటి సంక్షేమ పథకాలు అందక, వ్యవసాయ కూలీ పనులు సక్రమంగా దొరక్క పోవడంతో ఉపాధి హామీ పనులు చేసిన కూలీలకు బిల్లులు చెల్లించకపోతే ఎలా అని ఆయన ప్రశ్నించారు. వలసలు నివారించడానికే కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు. అయితే ఉపాధి హామీ పథకంలో అధికారులు వివక్ష చూపుతు న్నారని, జాబ్ కార్డులు తీసేస్తామని రాజకీయ కోణంలో అధికారులుమాట్లాడడం సరైన పద్ధతి కాదన్నారు. ఈ విషయంపై అధికారులు పద్ధతులు మార్చు కోవాలన్నారు. అధికార పార్టీ నాయకుల మాటలకు తలోగ్గిన అధికారులు ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్నారన్నారు. అవినీతి, అక్రమాలకు సహకరిస్తున్న అధికారులు రానున్న రోజుల్లో ఎక్కడున్నా తప్పించు కోలేరని ఆయన హెచ్చరి ంచారు. జరుగుతున్న ప్రతి పనిపై ఆరా తీస్తున్నా మని, వీడియోలు ఇతర ఆధారాలతో సహా సేకరి స్తున్నా మన్నారు. నాలుగేళ్ళ తరువాత అవినీతి, అక్రమాలను ఆధారాలతో సహా నిరూ పించి ఖచ్చితంగా రికవరీ చేయించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని శ్రీకాంత్ రెడ్డి హెచ్చరిం చారు. అవినీతిని ప్రోత్సహిస్తున్న అధికారులు ఇకనైనా జాగ్రత్తగా ఉంటే మంచిదన్నారు. ఉపాధి హామీ చట్టంపై తమకు పూర్తి అవగాహన ఉందన్నారు. ఈ పథకంలో ప్రతి చోట, ప్రతిరోజూ జరుగుతున్న పనులలో భారీగా అవకతవకలు జరుగుతున్నా యని, ప్రభుత్వ సొమ్మును దోచుకు తింటున్నారని ఆయన ఆరోపించారు. కూలీలు చేయవలసిన పనులను యంత్రాల తో చేస్తున్నా రని, ఊర్లలోలేని వ్యక్తుల పేర్లను మస్టర్లలో నమోదు చేయడం, చేసిన పనులకే తిరిగి మెరుగులు దిద్ది , బెదిరించుకుని బిల్లులు చేయిం చుకుంటున్నార న్నారు. ఇందుకు సంబంధించి తమ వద్ద వీడియో లతో సహా ప్రాంతాల వారీగా, తేదీల వారీగా ఆధారాలు ఉన్నాయన్నారు. ఇతర పార్టీల వారికి ఉపాధిపనులుకల్పించమని దౌర్భాగ్యపు పరిస్థితులు నేడు తీసుకు వచ్చారన్నారు. నామ మాత్రంగా సామాజిక తనిఖీలు చేసి మమ అని పూర్తి చేస్తున్నారన్న విషయాన్ని గుర్తు చేశారు. అధికారం ఉందని మీరు చెప్పినట్లే సామాజిక తనిఖీలు ఉండేలా చేసుకుంటు న్నారన్నారు. అవినీతి, అక్రమాలు జరగకుండా చూసి, పథక లక్ష్యాలను సాధించేలాఈచట్టాన్నిపగడ్బందీగా అమలు చేయా లని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణం స్పందించి ఉపాధి హామీ పథకంలో పెండింగ్‌లో ఉన్ననాలుగు మాసాల బిల్లులను తక్షణమే చెల్లించి, కూలీలను ఆదు కోవాలన్నారు. అలాగే పథకంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని శ్రీకాంత్ రెడ్డి డిమాండ్ చేశారు.

# భాకరాపేట శివాలయంలో ప్రారంభమైన విగ్రహ ప్రతిష్ట పూజలు










**సిద్ధవటం మేజర్ న్యూస్ :** సిద్ధవటం మండలం పెద్దపల్లి గ్రామపంచాయతీ భాకరాపేట గ్రామంలో శ్రీశ్రీ శ్రీ భవాని శంకర స్వామి దేవాలయం నందు నూతన విగ్రహం పున : ప్రతిష్ట కార్యక్రమాలు సోమవారంఉదయం కార్యక్రమాలు మొదల య్యాయి ఉదయం గణపతి పూజ, గంగాదేవి పూజ, గోపూజ, పుణ్య హావాచకం, తదితర కార్యక్రమములు సాయంత్రం ప్రధాన కలశ షోడ శోపచార పూజలు, అగ్ని ప్రతిష్ట దీక్షా హెూమము, మృత్సంగ్రహణము, అంకురార్పణ , జలాదివా చము , కార్యక్రమాల మొదలైన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు వేద పండితులచే హెూమాలు, పూజలు మొదలయ్యాయని ఆలయ పూజారులు తెలియజేశారుఈ కార్యక్రమంలో మహిళలు పిల్లలు పెద్దలు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# వక్ఫ్ సవరణ చట్టంపై ముస్లింలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

– బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయిలోకేష్ స్పష్టం – పార్టీ నాయకులతో కలిసి వక్ఫ్ చట్టసవరణ కరపత్రాలు విడుదల



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** పట్టణంలోనిసొసైటీ కాలనీ,భారతీయ జనతా పార్టీ కార్యాల యం నందు వక్ఫ్ సవరణ కరపత్రాలని సోమ వారం అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్లంపల్లి ప్రశాంత్ ఆధ్వర్యంలో విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దశాబ్దాలుగా పేద,బడుగు, బలహీన ముస్లింలు,ముస్లిం మహిళలు,ముస్లిం యువతకి జరుగుతున్న అన్యాయాన్ని సరిచేయ డానికే వక్ఫ్ చట్టం –2025 ప్రధాని మోడీ తీసుకురావటం జరిగిందన్నారు.వక్ఫ్ ఆస్తుల ద్వారా వచ్చే సంపదని పేద ముస్లింల యొక్క వైద్యానికి,విద్యకి,ముస్లిం వితంతువులు యొక్క పోషణకి ముస్లిం యువతకి ఉపాధికి ఉపయోగ పడాలని ఉన్నా ఇన్ని దశాబ్దాలుగా వాళ్లకి అన్యాయం చేసి కొంతమంది దాన్ని వారి స్వప్రయో జనాలకి వాడుకున్నారన్నారు.ఈ దోపిడీనీ ఈ చట్టం అరికడుతుందని,నిరుపేద ముస్లింలను ఆదుకుంటుందన్నారు.వక్ఫ్ కేంద్ర రాష్ట్ర బోర్డులలో ఇకపై తప్పనిసరిగా ముస్లిం మహిళలకు బల హీవర్గ ముస్లింకి చోటు దక్కుతుందని ఆ విధంగా చట్టసవరణ చేశారని,వీరికి దశాబ్దాలుగా ఈ అవకాశం దక్కలేదని వాపోయారు.వక్ఫ్ చట్టం 2025పై అన్నివర్గాల ప్రజల్లో పూర్తిస్థాయి అవగాహన కలిగించటానికి జాతీయస్థాయిలో కార్యక్రమానికి బిజెపి శ్రీకారం చుట్టిందని,దీనిలో భాగంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధీశ్వరి ఆదేశాలతో వచ్చే రెండు వారాలపాటు మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించ బోతున్నామన్నారు. దీనిలో భాగంగా వక్ఫ్ చట్టం సంబంధించిన పూర్తి వివరాలతో కూడిన కరపత్రాల పంపిణీ,వివిధ వర్గాల ప్రజలతో మాట్లాడటం,జిల్లా రాష్ట్రస్థాయి సదస్సులు నిర్వహించడం వంటివి ఉన్నాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మైనార్టీ మోర్చా నాయకులు షబ్బీర్ రహ్మాద్,జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల కృష్ణమూర్తి,సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి,పులి నరేంద్ర కుమార్ రెడ్డి,పిల్ల స్వామి నాయక్ నాయకులు,కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# శ్రీరాముని సన్నిధిలో చెక్కభజన తాళాలు కోలాటం కార్యక్రమాలు



**ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన ఒంటిమిట్ట కోదండ రామస్వామి దేవాలయంలో సోమవారం ఉదయం 9 గంటల నుండి 4 వరకు కోలాటం చెక్కభజన తాళాల భజన కార్యక్రమాలు అన్నమయ్య జానపద కలక్షేత్రం జిల్లా అధ్యక్షుడు సాంబశివ ఆధ్వర్యంలో నాయుడుపేట మల్కాట్ పల్లి బృందం వారిచే కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ముందుగా స్వామివారి సన్నిధిలో రామ కీర్తనలు పాడి జానపద నృత్యంలో ప్రజలను ఉత్తేజపరిచారుఅనంతరంకోలాటంకార్యక్రమంనిర్వహించారు ఈ కార్యక్రమం లో భజన గురువులు రామయ్య ఆదిలక్ష్మి, రామయ్య, ప్రసాద్ పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వంతోనే ఎస్సీలకు న్యాయం

**తంబళ్లపల్లె మేజర్ న్యూస్ :** మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం మా అధినేత మందకృష్ణ మాదిగ పోరాట స్ఫూర్తితో చేసిన పోరాటానికి నేడు ఎస్సీ వర్గీకరణ సాధించగలిగామని ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటామని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి నరేంద్ర మాదిగ హర్షద్వానాల మధ్య తెలిపారు. సోమవారం క్రాస్ రోడ్లో ఎమ్మార్పీఎస్ తంబళ్లపల్లి ఇంచార్జ్ వేట మల్లికార్జున ఏర్పాటుచేసిన పాలాభిషేకం కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎస్సీ వర్గీకరణకు సహకరించిన మందకృష్ణ మాదిగ, ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల చిత్రపటాలకు నరేంద్ర తోపాటుకూటమి నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నరేంద్ర మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ పిలుపుతో మూడు దశాబ్దాలుగా పోరాటాలు చేశామని నేడు వర్గీకరణ ఫలించిందని ఈ ఫలితం పోరాటంలో అసువులు బాసిన మాదిగ సోదరులకు అంకితమన్నారు.అణగారిన మాదిగజాతి కోసం నరేంద్ర మోడీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లకు మేము రుణపడి ఉంటామని తెలిపారు. భవిష్యత్తులో అణగారిన మాదిగ జాతి బిడ్డలు శ్రమకోర్చి చదువుపై దృష్టి సారించి మందకృష్ణ మాదిగ చేసిన కృషికి సార్ధకత సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు అంగడిల్లు రమణ, మల్లికార్జున, గంగాధర్, వెంకటప్ప, బొజ్జప్ప, టిడిపి మండల అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, సిద్ధమ్మ, తులసీదర్ నాయుడు, కృష్ణమూర్తి నాయుడు, ఉత్తమ రెడ్డి, జగదీష్, పురుషోత్తం, వీరాంజనేయులు, మాదారపు చంద్రశేఖర్, రామచంద్రారెడ్డి, సుధాకర్, శ్రీనివాసులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



# విశ్వంలో ఆకట్టుకున్న బి.టెక్ ఫైనల్ ఇయర్ ప్రాజెక్ట్ ఎక్స్‌పో

- సృజనాత్మక ప్రాజెక్టులను ప్రదర్శించిన విద్యార్థులు






**కురబలకోట,మేజర్‌న్యూస్:**

అంగళ్లు సమీపం లోని విశ్వం ఇంజినీరింగ్ కళాశాలలో బి.టెక్ చివరి సంవ త్సరం విద్యార్థుల ప్రాజెక్ట్ ఎక్స్‌పో ఘనంగా నిర్వహిం చబడిందని,ఇందులో కంప్యూ టర్ సైన్స్ అండ్ ఇం జినీరింగ్ (సీ.ఎస్.ఈ), ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ (ఈసీఈ),సివిల్ ఇంజినీరింగ్,మెకానికల్ ఇంజి నీరింగ్ విభాగాల విద్యార్థులు పాల్గొన్నారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి తెలిపారు.ప్రతి విభాగం నుంచి విద్యార్థులు తమ అన్వేషణాత్మక ఆలోచనలు, సాం కేతిక పరిజ్ఞానం ప్రాక్టికల్ నైపుణ్యాలను చూపి స్తూ ప్రాజెక్టులను ప్రదర్శించారు.విద్యార్థులు రూపొం దించిన ప్రాజెక్టులు పరిశ్రమ అవసరాలకు అనుగు ణంగా, సమాజానికి ఉపయోగపడేలా రూపొందిం చబడ్డాయి.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సి పల్,డీన్స్, విభాగాధి పతులు,అధ్యాపకులు హాజరై విద్యార్థులను అభినందించారు.ప్రాజెక్ట్ ఎక్స్‌పో ద్వారా విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శిం చడంతోపాటు పరిశోధనాపరమైన ఆలోచనలను అభివృద్ధి చేసుకోవడంలో పెద్దస్థాయిలో ప్రయో జనం పొందారు.విద్యార్థుల ఉత్సాహం మరియు సృజనాత్మకతను చూసి కళాశాల అధ్యాపకులు మెచ్చుకున్నారు.ఈసందర్భంగాకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాజెక్ట్ ఎక్స్‌పోద్వారా విద్యార్థులు నూతన ఆవి ష్కరణలకు ప్రేరణ పొందడం ఎంతో హర్షణీయ మన్నారు.ఇది వారి భవిష్యత్ పరిశ్రమ అవకాశా లకు బలం చేకూరుస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ డిపార్ట్మెంట్లకు చెందిన డీన్స్, హెచ్వోడీలు అధ్యాపకులు,బీటెక్ విద్యార్థులు పాల్గొన్నారు.

# సొంతగూటికి చేరుకున్న యువ కిరణం నగరిపాటి సంతోష్ కుమార్



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కోసం గత కొన్ని సంవత్సరాలుగా తనదైన శైలిలో ఎంతో కష్టపడినా నగిరిపాటి సంతోష్ కుమార్ పరిస్థితుల ప్రభావాలు రీత్యా బీసీవై పార్టీ ఇంచార్జ్ బాధ్యతలు తీసుకోవడం తెలిసిందే కాగా చివరకు మళ్లీ టిడిపి గుడికి చేరుకోవడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా రైల్వేకోడూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆఫీస్ నందు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ముక్క రూపానంద రెడ్డి చేతుల మీదుగా ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ దుద్యాల అనిత దీప్తిసమక్షంలో తెలుగుదేశం పార్టీ కండువా కప్పు కోవడం జరిగింది. ఆయన మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ప్రభు త్వం వచ్చాక నారా చంద్రబాబునాయుడు తెలుగు దేశం పార్టీ రైల్వేకోడూరు నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూ పానంద రెడ్డి బడుగు బలహీన దళిత వర్గాలకు ఎంతో మేలు చేస్తున్నారని మేలు జరుగు తుందిఅనిరైల్వే కోడూరు నియోజకవర్గంలో ముక్క రూపానంద రెడ్డి ప్రజల కోసం ఎన్నో అభివృద్ధిలు చేశారని, దళితులని ముందుండి నడిపిస్తూ వాళ్ల అభివృద్ధికోసంకృషిచేస్తున్నారనిఆయనవిధి విధా నాలు ప్రజలకు మేలు చేయాలని ఆయన పట్టుదల చూసి ఆయనకి తోడుగా నిలవాలని తెలుగుదేశం పార్టీలోకివచ్చాను అని నన్ను నమ్ముకున్న ప్రజలకు నేను విధేయుడు నై ఉంటానని ప్రజల కోసం తెలుగుదేశం పార్టీ కోసం అహర్నిశలు కష్టపడ్డాను ఇంకాకష్టపడిచంద్రబాబునాయుడు ఇన్చార్జివర్యులు రూపా నంద రెడ్డి ఆదేశాలను పాటిస్తూ పార్టీని ముం దుకు తీసుకు వెళతానని ఆయన తెలిపారు.

# ఎస్వీయూ కెమిస్ట్రీ బోర్డు చైర్ పర్సనుగా డాక్టర్ రేణుక మాల్యం

- శుభాకాంక్షలు తెలిపిన ప్రిన్సిపాల్,అధ్యాపకులు



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం కెమిస్ట్రీ బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్ పర్సనుగా అన్నమయ్య జిల్లా,పీలేరు నియోజకవర్గం, వాల్మీకిపురం ఎన్టీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకురాలు డాక్టర్ రేణుకను నియమిస్తూ మూడురోజుల కితం ఎస్వీయూ వైస్ చాన్సలర్ ఉత్తర్వులు జారీ చేశారు.గత 21 సంవత్సరాలు అధ్యాపకురాలిగా పనిచేస్తున్న డాక్టర్ రేణుక మాల్యం శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం కెమిస్ట్రీ బోర్డ్ ఆఫ్ చైర్మన్‌గా నియమితులు కావడంపై వాల్మీకిపురం ఎన్టీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బాబు,వైస్ ప్రిన్సిపాల్ జే.కే.క్రిష్ణమూర్తి,సహచర అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు,ప్రస్తుత విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ హార్ధిక అభినందనలు తెలిపారు.2004 ఏప్రిల్‌లో మదనపల్లె బీసెంట్ థియోసాఫికల్ కళా శాల కెమిస్ట్రీ అధ్యాపకురాలిగా విధులలో చేరిన రేణుక మాల్యం,అనంతపురం శ్రీకృష్ణదేవ రాయ విశ్వవిద్యాలయంలో “విషపూరితమైన లోహాలను నిర్ధారింపు” అనే అంశంపై 2007 నుంచీ 2013 వరకు పరిశోధన చేయడంతో డాక్టరేట్ అవార్డును అందుకున్నారు.డాక్టర్ రేణుక మాల్యం 22 జాతీయ,అంతర్జాతీయ సదస్సులలో హాజరై వివిధ విభాగాల నుంచీ చేసిన పరిశోధనలు జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్‌లో ప్రచురింపబడ్డాయి. అదే విధంగా పర్యావరణ పర్యవేక్షణకై క్వాంటం సెన్సార్ నెట్‌వర్క్‌లు,బేరియం డోప్ట్ కాఫర్ ఫెర్రైటగ నానోపార్టికల్స్ యొక్క హైడ్రోథర్మల్ సం శ్లేషణ,వర్గీకరణకై వ్యవస్థ,వికేంద్రీకృత బ్లాక్‌చెయిన్ ఫ్రేమ్‌వర్క్‌లను ఉపయోగించి బహుళ అద్దెదారుల క్లౌడ్ నిల్వను సురక్షితం చేసిన అంశాలపై స్వ యంగా పరిశోధనలు చేసి పేటంట్లను పొందారు. 2004 నుంచీ 2021 ఆగస్టు వరకు మదనపల్లె బీటీ కళాశాలలో కెమిస్ట్రీ అధ్యాపకురాలిగా విధులు నిర్వర్తిస్తున్న డాక్టర్ రేణుకమాల్యంను బదిలీ చేస్తూ ఉత్తర్వులమేరకు2021 అక్టోబర్ 9న వాయల్పాడు ఎన్టీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విధులు నిర్వర్తి స్తున్నారు.డాక్టర్ రేణుక మాల్యంకు ఎస్వీయూ కెమిస్ట్రీ బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్‌గా నియమితులు కావడంపైకళాశాలప్రిన్సిపాల్,సహచర అధ్యాప కులు,పలువురు మేధావులు హర్షం వ్యక్తం చేశారు.

# క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యశించాలి

- సిఐ రెడ్డి శేఖర్ రెడ్డి




**కలికిరి మేజర్ న్యూస్ :** విద్యార్థిని విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించినప్పుడే ఉన్నత శిఖరాలు చేరుకుంటారని సిఐ రెడ్డి శేఖర్ రెడ్డి విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. సోమవారం సిద్దార్థ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లో ఘనంగా కాన్వికేషన్ డే ని కరెస్పాండెంట్ సుధానంద రెడ్డి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా సిఐ రెడ్డి శేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు క్రమశిక్షణ, మానవతా విలువలు కూడా ఎంతో అవసరమని, అప్పుడే సమాజం లో గౌరవం, పేరు ప్రాఖ్యాతలు దక్కుతాయని తెలిపారు. కరస్పాండెంట్ సుధానంద రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో కష్టపడి చదువుకుని పాఠశాలకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు పేరు తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా ప్రీ స్కూల్ విద్యార్థులను ప్రాథమిక పాఠశాలకు ప్రాథమిక పాఠశాల విద్యార్థులను ఉన్నత పాఠశాలకు ప్రమోషన్ కార్యక్రమం జరిగింది. రఘునాథ్ రెడ్డి, వై జనార్దన్ రెడ్డి, శ్రీనివాస జూనియర్ కాలేజ్ కరస్పాండెంట్ శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు.

# అధిక శబ్దాలు చేసే వారిపై కఠిన చర్యలు



**రైల్వేకోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు మండలంలోని బుల్లెట్ వినియోగదారులు అధిక శబ్దాలు చేస్తే కఠిన చర్యలు ఉంటాయని రైల్వే కోడూరు ఎస్సై నవీన్ బాబు తెలిపారు. కొంతమంది ఆకతాయిలు ట్రాఫిక్కు అంతరాయం కలిగిస్తూ శబ్దాలు చేస్తున్నారని పలువురు ఫిర్యాదులు వచ్చినాయి. అందువల్ల అలాంటి బుల్లెట్ శబ్దాలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తీవ్రంగా హెచ్చరికలు జారీ చేశారు. కంపెనీలు అందించిన సైలెన్స్ ర్ ను తొలగించి అధిక శబ్దం చేసే సైలెన్సర్లను అమర్చుకుని ఆగతాయిలు రోడ్లపై హల్చల్ చేస్తున్నారని ఆయన అన్నారు. ఇటువంటి వాహనాలు ప్రతి ఒక్కరు నీ గుర్తించి ప్రతి వాహనాన్ని సీజ్ చేస్తామని తీవ్రంగా హెచ్చరించారు.


# ములకలచెరువు మార్కెట్ కమిటీ కార్యదర్శిగా డి. నవీన్ కుమార్ రెడ్డి



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మార్కెట్ కమిటీ కార్యదర్శిగా డి. నవీన్ కుమార్ రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరిం చారు. మదనపల్లి మార్కెట్ కమిటీ పనిచేస్తున్న నవీన్ కుమార్ రెడ్డి వ్యవసాయ మార్కెటింగ్ శాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, మండి యజమానులు రైతులు సహకరించాలని కోరారు. ప్రభుత్వ నిధులతో రైతులకు విశ్రాంతిభవనాలు మార్కెట్ స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ లకు పై అధికారులతో చర్చించి నిర్మిస్తామని తెలిపారు.

# ఎస్బిఐ బ్యాంకు ఖాతా ఉంటే ఎస్సి రుణం...

ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి



**తంబళ్లపల్లె మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లె మండలానికి ఓకే ఒక్క ఎస్సీ రుణం అది ఎస్బిఐ బ్యాంకుకు సంబం ధించినట్లు ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి తెలిపారు. ఆయన విలేకరులతో మాట్లా డుతూ ఎస్సీ రుణాలు కోసం దశ దర ఖాస్తుచేసుకునే ఎస్సీ లబ్ధిదారులు ఎస్బిఐ బ్యాంకు ఖాతా ఉన్నవారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఎస్సీ రుణాల నోటిఫికేషన్ విడుదల అయిన నాటి నుండి పలువురు ఆన్లైన్లో పలు బ్యాంకు ఖాతాల కు దరఖాస్తు చేసుకున్నారు. విషయం తెలుసుకున్న ఎంపీడీవో స్పందించి మండలానికి మంజూరైన ఒకే రుణానికి ఎస్బిఐ బ్యాంకు ఖాతా ఉన్నవారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు.



## విద్యార్థుల మధ్య ఘర్షణ

**రాజంపేట క్రైమ్ మేజర్ న్యూస్** రాజంపేట బోయినపల్లిలోని అన్నమాచార్య ఇంజ నీరింగ్ కాలేజిలో సీనియర్,జూనియర్ విద్యార్థుల మధ్య ఘర్షణ జరిగింది. వివరాల్లోకి వెళితే లోకేష్ ,రాహుల్ సాయిల మధ్యన రెండు రోజుల ముందు చిన్నపాటి గొడవ జరగడంతో అది మనసులో పెట్టుకున్న లోకేష్ సోమవారం తన తోటి మిత్రులతో కలిసి రాహుల్ సాయి రూమ్ కి వెళ్లి అతనిపై దాడి చేసినట్టు రాహుల్ సాయి తెలిపాడు. ఈ దాడిలో రాహుల్ సాయి కి తలకు స్వల్ప గాయం అవటంతో రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. విషయం తెలుసుకున్న మనూరు సిఐ కులాయప్ప సంఘటన స్థలానికి చెరుకుని
ఐదు మందిని అదుపులోనికి దర్యాప్తు చేస్తున్నారు.

## వివాహ వేడుకకు హాజరైన శ్రీరామ్ చినబాబు

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** పట్టణంలో ఓ కళ్యాణ మండపంలో సోమవారం ఖదీర్ షాహుల్ హమీద్ నిక్కా ఘనంగా జరిగింది.వరుడి కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.అనంతరం వివాహానికి హాజరైన పలువురు టిడిపి నాయకులు,కార్యకర్తలు,ముస్లింలను ఆప్యాయంగా పలకరించారు.ఈ సందర్భంగా శ్రీరామ్ చినబాబు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు పాలనలో అన్నివర్గాల ప్రజలు సంతోషంగా జీవిస్తున్నారన్నారు.మదనపల్లిలో హిందూ,ముస్లింలు సోదరభావంతో మెలిగి మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్నారని కొనియాడారు.అనంతరం అందరితో కలిసి విందు భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు మహబూబ్ ఖాన్,మోడెం శివ కుమార్,గౌస్ బాషా,ఖాదర్ బాషా,శ్రీకాంత్ పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలి

### -జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ప్రజల సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో సోమవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన ప్రజల సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో బాధ్యతగా పరిష్కరించాలన్నారు. ముఖ్య మంత్రి కార్యాలయం కూడా ఫిర్యాదుల పరిష్కారం పై నేరుగా పర్యవేక్షణ చేయడం జరుగుతోందన్నారు. ప్రతి సమస్యను మరియు ప్రజల నుంచి వచ్చే ఫీడ్బ్యాక్ను ప్రభుత్వం సీరియస్గా పరిశీలిస్తుందని, కాబట్టి అధికారులందరూ ప్రాధాన్యతగా ఫిర్యాదులను నూరు శాతం పరిష్కరించాలన్నారు. ఇప్పటికే పెండింగ్లో ఉన్న బియాండ్ ఎస్ఎల్ఏ దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకుని పరిష్కరించాల న్నారు. సమస్యను పట్టుకొని పరిష్కారం కోసం ఎంతో ప్రయాసతో ప్రజలు అధికారుల వద్దకు వస్తారని, వారి సమస్యను సావధానంగా వినాలన్నారు. సమస్య ఏమిటి, దానిని ఎలా పరిష్కరించాలన్న విషయాలపై అధికారులకు అవగాహన ఉండాలని, చిత్తశుద్ధితో ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.

**అర్జీదారులకు స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించిన జిల్లా కలెక్టర్**

ఎన్నో వ్యయ ప్రయాసలతో, సుదూర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రం రాయచోటికి వచ్చిన అర్జీదారులకు జిల్లా సంయుక్త కలెక్టర్ స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించారు. అర్జీ దారులు ఈ సౌకర్యాలను వినియోగించుకొని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదనరావు, రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

